జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 79 | హైదరాబాద్, జూన్ 04 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


## ఒడిషా రైలు ప్రమాదంలో...

# 288కి చేరిన మృతుల సంఖ్య..



ఒడిశాలోని బాలాసోర్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగిపోతూ ఉంది. శనివారం మధ్యాహ్నం 2 గంటల వరకు 288 మంది ప్రయాణికులు చనిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇక 56 మంది తీవ్రంగా గాయపడ్డారరని మరో 747 మందికి స్వల్ప గాయాలైనట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాత్రి 10 గంటల వరకు ఇంకా ఎంతమంది చనిపోయారనే విషయం తెలుస్తోందని పేర్కొ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రమాద స్థలాన్ని ప్రధాని మోదీ పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న క్షతగాత్రులను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు, సహాయక చర్యలకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు రైల్వే మంత్రిత్వ శాఖ రైలు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.50 వేల పరిహారాన్ని ప్రకటించారు.

**బాలాసోర్ జిల్లా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రధాని మోడీ**

ఒడిశాలోని బాలాసోర్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు 288 మంది మృతి చెందారు. సుమారు 800 వరకు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై రైల్వే శాఖ ప్రాథమిక నివేదిక ఇచ్చింది. సిగ్నల్ లోపం కారణంగానే ప్రమాదం జరిగిందని వెల్లడించింది. ఇక ప్రధాని నరేంద్ర మోడీ బాలాసోర్‌కు చేరుకుని



ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు

**ఒడిశా ఘోర రైలు ప్రమాదంపై రైల్వే శాఖ ప్రాథమిక నివేదిక**

కోరమాండల్ ట్రైన్ ప్రమాదంపై రైల్వేశాఖ నిపుణుల బృందం ప్రాథమిక నివేదిక ఇచ్చింది. సిగ్నల్ లోపం కారణంగానే ప్రమాదం జరిగిందని వెల్లడించింది. లూప్ లైన్‌లో ఉన్న గూడ్స్‌ను కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ఢీకొనడం వల్లే మొదట ప్రమాదం జరిగిందని తెలిపింది. మెయిన్ లైన్‌లో నుంచి వెళ్లాల్సిన కోరమండల్ లూప్ లైన్లోకి వెళ్లిందని అధికారులు పేర్కొన్నారు. మొదట కోరమండల్‌కు మెయిన్ లైన్లో వెళ్లేందుకు సిగ్నల్ ఇచ్చారు. కానీ కొద్దిసేపటికి ఇచ్చిన సిగ్నల్‌ను నిలిపివేశారని అధికారులు తెలిపారు. సిగ్నల్ నిలిపివేయడం వల్లే మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమండల్ లూప్ లైన్లోకి వెళ్లి గూడ్స్‌ను ఢీకొట్టి పట్టాలు తప్పిందని.. పట్టాల తప్పిన కోరమండల్‌ను యశ్వంతపూర్ ఎక్స్ ప్రెస్ ఢీ కొట్టిందని వెల్లడించారు. ఒడిషాలో ఘోర విషాదం.. కనీవినీ ఎరుగనంత ప్రాణ నష్టం.. ఇండియన్ రైల్వే చరిత్రలో మూడవ అతి పెద్ద ప్రమాదం.. ఒడిషాతో పాటు నాలుగు రాష్ట్రాల్ని వణికిస్తోంది. బాలాసోర్ ఘోర రైలు ప్రమాదం ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో హృదయాలను ఛిద్రం చేసింది. యావత్ భారత సమాజాన్ని పెను విషాదంలోకి నెట్టివేసింది ఈ ఘోర ప్రమాదం. రెప్పపాటులో తరుముకొచ్చిన మృత్యువునుంచి తప్పించుకోలేక రైలుమధ్యపడి నలిగిపోయారు వందలాది మంది ప్రయాణికులు. ఒడిషా రైలు ప్రమాద ఘటనను సీరియస్‌గా తీసుకుంది కేంద్రప్రభుత్వం. బాధితులకు పరిహారం ప్రకటించారు ప్రధాని మోదీ. రైల్వేమంత్రి ఒడిషాకు పంపి అక్కడే మకాం పెట్టించారు. అత్యవసర సమావేశం నిర్వహించి వివరాలు తీసుకుని కారణాలపై సమీక్షించారు ప్రధాని మోదీ. వెంటనే ఘటనా స్థలానికి బయలుదేరారు. భువనేశ్వర్‌కు చేరుకుని అక్కడినుంచి హెలికాప్టర్‌లో ప్రమాదస్థలానికి వెళ్లారు. కటక్ ఆస్పత్రిలో బాధితుల్ని పరామర్శించారు.

## నెర్రెలు బారిన ఈ నేల..

# దశాబ్ది లోపే 2 కోట్ల ఎకరాల పచ్చని మాగాణయ్యింది

## మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : వ్యవసాయం దండుగ అన్నచోటనే పండుగ అయ్యింది. నెర్రెలు బారిన ఈ నేల దశాబ్ది లోపే 2 కోట్ల ఎకరాల పచ్చని మాగాణమైంది! అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కరువునేలగా అల్లాడిన తెలంగాణ ఇవాళ దేశానికి బువ్వపెట్టే అన్నపూర్ణగా మారింది. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని కిసాన్ సర్కార్ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతన్నకు అందిస్తున్న వరాల వల్లనే ఈ అద్భుతం ఆవిష్కృతమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల లోనే నెర్రెలుబారిన ఈ నేల దేశానికి ధాన్యాగారమైందంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రైతు ప్రభుత్వమే! అని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని పథకాల వల్లనే ఈ అద్భుతం సాధ్యమైంది అని కేటీఆర్ అన్నారు. 65 లక్షల మంది రైతులకు




రూ. 66 వేల కోట్ల పెట్టుబడి సాయంగా రైతుబంధు కింద అందించిన ఏకైక ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఒక్కో రైతుకు రూ. 5 లక్షల చొప్పున లక్షా 782 రైతు కుటుంబాలకు రూ.5,039 కోట్లు పరిహారంగా చెల్లించి ఆదుకున్నది మన ప్రభుత్వం. 27 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని కేటీఆర్ స్పష్టం చేశారు.ప్రతిదశలోనూ రైతుకు అండగా ఉండేందుకు 10,769 గ్రామాల్లో రైతుబంధు సమితులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత ఇచ్చేందుకుగానూ భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన చేపట్టి ధరణి ద్వారా శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. రైతులను సంఘటితం చేసేందుకు ప్రతి 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ చొప్పున 2,601 రైతువేదికల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందిస్తున్నామని తెలిపారు. పండిన పంట నిలవకు నూతన మార్కెట్ షెడ్లు, గోదాముల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.పండిన ధాన్యం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతన్నకు అండగా తీసుకున్న చర్యల మూలంగా తెలంగాణలో సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుండి 2.09 కోట్ల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి నేడు 2.60 కోట్ల టన్నుల మెట్రిక్ టన్నులకు ధాన్యం ఉత్పత్తి పెరిగిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నాకు క్యాన్సర్ రాలేదు..

## మీడియా కథనాలపై చిరంజీవి




హైదరాబాద్: మెగాస్టార్ చిరంజీవి కాన్సర్ బారిన పడ్డారంటూ మీడియాలో పలు కథనాలు ప్రసారమైన సంగతి తెలిసిందే. ఈ వార్తలతో తెలుగు సినిమా ఇండస్ట్రీ మొత్తం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. మెగాస్టార్‌కు ఏమైందంటూ సినీ పెద్దలు, ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై పలువురు ప్రముఖులు.. ఆయన ఆరోగ్యం గురుంచి ఆరా తీయడంతో చిరు మరోసారి స్పందించారు. తాను ఎలాంటి క్యాన్సర్ బారిన పడలేదని మెగాస్టార్ స్పష్టం చేశారు. తాను చెప్పిన విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు ఇష్టం వచ్చినట్లు రాయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ట్వీట్ చేశారు. "కొద్ది సేపటి క్రితం నేనొక క్యాన్సర్ సెంటర్ ని ప్రారంభించిన సందర్భంగా క్యాన్సర్ పట్ల అవగాహన పెరగాల్సిన అవసరం గురించి మాట్లాడాను. రెగ్యులర్ గా మెడికల్ టెస్టులు చేయించుకుంటే క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అని చెప్పాను.



# నేడు హైదరాబాద్ ఐకియా ఫ్లై ఓవర్ మూసివేత

హైదరాబాద్ :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా హైదరాబాద్ లోని దుర్గం చెరువు వంతెన వద్ద డ్రోన్ షో నిర్వహిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జూన్ 4న నగరంలో ట్రాఫిక్ అడ్వయిజరీ జారీ చేశారు. జూన్ 4 సాయంత్రం 4 గంటల నుంచి జూన్ 5 ఉదయం 6 గంటల వరకు కింది ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లించబడుతుంది. AIG హాస్పిటల్ నుంచి కేబుల్ వంతెన మీదుగా జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్



IKEA రోటరీ – ఎడమ మలుపు – సైబర్ టవర్స్ – కుడి మలుపు – COD జంక్షన్ – నీరు జంక్షన్ – జూబ్లీహిల్స్ వద్ద మళ్లించబడుతుంది. బయో డైవర్సిటీ, టీ–హబ్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ మీదుగా జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్ IKEA రోటరీ – సైబర్ టవర్స్ – రైట్ టర్న్ – COD జంక్షన్ – నీరూస్ జంక్షన్ – జూబ్లీ హిల్స్ వద్ద మళ్లించబడుతుంది. రోడ్ నంబర్ 45 నుంచి కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలి వైపు వచ్చే ట్రాఫిక్‌ను రోడ్ నెం.లోని డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వద్ద మళ్లిస్తారు. IKEA ఫ్లై ఓవర్ మూసివేయబడుతుంది. 21 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు జూన్ 22న తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవంతో ముగుస్తాయి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు, పాఠశాలల్లో అంతటా ప్రజలు అమరవీరులకు నివాళులర్పించి, మౌనం పాటిస్తారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ కొత్తగా నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల్లో రైతుల సంబరాలు

**రైతుబంధు రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శం**

**తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, చేవెళ్లలో ఘనంగా రైతు దినోత్సవం**

**చేవెళ్ల,ఆలూర్,ఖానాపూర్ కమ్మెట, కందవాడ క్లస్టర్ గ్రామాలలో రైతు దినోత్సవ సంబరాలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల జూన్ 03(ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. ఈ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఆలూరు,కందాడ ఖానాపూర్, కమ్మెట,చేవెళ్ల క్లస్టర్లలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలూరు గ్రామాలలో రైతులు ఎడ్లబండతో డప్పు దరువులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఊరేగింపుగా ఎమ్మెల్యే రైతు వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు.రైతు సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అన్నారు.రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు.రైతులకు రైతుబంధు,రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సకాలంలో రైతులకు ఎరువులను, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన నాయకులు కేసీఆర్. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే వారిపై బిఆర్ఎస్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు వివిధ పథకాలు సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం,సూక్ష్మ నీటి సేద్య పథకం,మైక్రో ఇరిగేషన్ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం,పట్టు పరిశ్రమల పథకం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఆలూరు క్లస్టర్ లో పంట రుణమాఫీ పథకం కింద 1982 మంది రైతులకు 989.2లక్షల రుణమాఫీ జరిగిందన్నారు. నీటి పారుదల రంగంలో,విద్యుత్తు రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని పంజాబ్ కు దీటుగా నేడు రాష్ట్రంలో వరీ సాగు జరుగుతుందని అన్నారు. రైతులు పంటలు పండించే కొత్త విధానం కోసం సాంకేతిక యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇస్తామన్నారు. రైతు వేదికలు నిర్మించి రైతులకు పంట డిమాండు గిట్టుబాటు ధర,పంటలు పండించడంలో మెలకువలు ఎరువులు,విత్తనాల వినియోగం వంటి వాటిపై సంబంధిత అధికారులతో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి,ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, ఆర్డీవో వేణు మాధవరావు,మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్,ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి నర్సింలు, చేవెళ్ల సర్పంచ్ శైలజాజిరెడ్డి,ఎంపీటీసీలు, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మార్పల్లి కృష్ణారెడ్డి,గిరిధర్ రెడ్డి,నాగార్జున రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింలు, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మిట్ట లత వెంకట రంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు మహమ్మద్ ఫయాజుద్దీన్, వెంకటేష్,మహేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ గని,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్,సోషల్ మీడియా అధ్యక్షులు పొట్ట దయాకర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు,వివిధ గ్రామాల రైతులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## బడ్జెట్లో రైతులకు పెద్దపీట: డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర బడ్జెట్ లో అధిక శాతం నిధులు కేటాయించి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయం పండుగలా జరిగేలా, రైతు కళ్ళలో చిరునవ్వులు చూసేలా తపనతో పనిచేస్తున్నందున ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం తెలిపారు. శనివారం సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ పట్నం మాణిక్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు వేదికల ద్వారా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులు అప్పుల బాధతో వ్యవసాయానికి దూరం కాకుండా అన్ని రకాలుగా ప్రభుత్వం ముందస్తుగా సహకారం అందిస్తున్నదని తెలిపారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో పంటను ప్రభుత్వం తీసుకుని డబ్బు చెల్లించే విధానం నేడు ఉన్నదని గతంలో లేదని అన్నారు. పంట చేలలో ఐకేపీ తూకం వేసి ఇరవై నాలుగు గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లించడం జరుగుతున్నదని తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని అన్నారు. రైతులకు లబ్ది చేకూరే విషయాలను తమ గ్రామాల్లో రైతులు చర్చించాలని కోరారు. తరువాత రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అంతకుముందు రైతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏం చేశారని, రైతు దినోత్సవం పేరిట సంబరాలు



చేవెళ్ల,జూన్ 03,(ప్రజా పాలన):టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేసిందని సంబరాలు జరుపుకుంటున్నారని చేవెళ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో గడిల పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రైతులు సంతోషంగా ఉన్నారని,రైతులకు సబ్సిడీతో అనేక విధాలుగా వేలు జరిగిందన్నారు.రైతులు పండించిన పంటలను సకాలంలో కొని డబ్బులు వారి ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ సాధ్యం అయ్యిందన్నారు.నేడు ఈ ప్రభుత్వ తీరు చూస్తే కళ్ళంలోనే గింజలు మొలకెత్తి చేనుల తలపిస్తున్నాయన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేపట్టిందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రభుత్వ తీరును రైతులు పసిగట్టాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో రైతు సోదరులు ఆచితూచి నిర్ణయం తీసుకోని బిఆర్ఎస్ ప్రభుత్వానికి రూపు రేఖలు ఉండకుండా తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 3 (ప్రజాపాలన, ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆసిఫాబాద్ మండలం రహపల్లి, కాగజ్ నగర్ మండలం డాడానగర్ రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం 2014 నుండి ఇప్పటి వరకు అనేక సంస్కరణలతో సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. సాగునీటి సామర్థ్యాన్ని పెంచి జిల్లాలో వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడంతో రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, పథకాలతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో దేశం దృష్టిని ఆకర్షిస్తుందని తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో జిల్లాలోని 70 రైతు వేదికలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, విస్తరణ అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు కలిసి పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## టిఎక్స్ హాస్పిటల్స్ సెక్యూరిటీ నర్సింగ్ సిబ్బందికి రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం




మేడిపల్లి, జూన్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : పోలీస్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జి శంకర్ రాజు, బంజారాహిల్స్ ట్రాఫిక్ సిఐ నరసింహరాజు, బేగంపేట్ టిటిఐ స్టాఫ్ ఎస్ ఐ జ్యోతి, చక్రధర్, వెంకట ప్రసాద్, నర్సింహా ఆధ్వర్యంలో బంజారాహిల్స్ టిఎక్స్ హాస్పిటల్స్ లో సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బందికి రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి రాంగ్ రూట్ వెళ్లడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్,పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వెళ్ళనపుడు వాహనాదారులు వాహనాలు ఆపాలని సూచించారు. ఇవే కాకుండా ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రనలు చేస్తారు వాటిని గురించి వివరించారు. యువత వాహనాలు అతి వేగంతో ట్రాఫిక్ నియమాలు తెలియక నడిపి ఇతరులకు ఆక్సిడెంట్ చేసి ఇరువూరికి ఆరోగ్య, ప్రాణ, ఆస్థి నష్టలు సంభవిస్తున్నాయి అన్నారు .వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు.రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది హాస్పిటల్ సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఏసిపి జి శంకర్ రాజు హాస్పిటల్ సిబ్బందికి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగహన కల్పించారు .మైనర్లకు వాహనాలు నడపటానికి ఇవ్వడం చట్టం దృష్టిలో నిషేధం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనాలు నడపాలనారు.వాహనాలకు పిట్నెస్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్ అవసరం అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎక్స్ హాస్పిటల్స్ హెచ్ ఆర్ పద్మ, సిఓఓ కిషోర్, నర్సింగ్ సూపరింటెండెంట్ సరోజ, సెక్యూరిటీ హెడ్ రిజ్వాన్, బయో మెడికల్ హెచ్ ఓడి రాజేష్ వర్మ, సిఓఓ శ్రీకాంత్ వొడ్నాల, డైరెక్టర్ దీపక్ రాజు మరియు సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బ్రిడ్జ్ భూషణ్ ను వెంటనే అరెస్టు చేయాలి: మాజీ మేయర్ బొంతు రామ్మోహన్




మేడిపల్లి, జూన్3 (ప్రజాపాలన ప్రతినిధి) : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలని హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్లో శనివారంనాడు బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మహిళల పట్ల విచక్షణారహితంగా వ్యవహరిస్తుందని, మహిళలకు ఎలాంటి రక్షణ కల్పించలేకపోతుందన్నారు, ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ మహిళ క్రీడాకారులకు గౌరవం మరియు రక్షణ కల్పిస్తూ వారి పట్ల ఎంతో శ్రద్ధ చూపుతూ ఒలంపిక్స్ లో మెడల్స్ సంపాదించిన వారికి గొప్పగా సత్కరిస్తూ ఉంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ బన్నాల మరియు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ పాలనలో బేటి బచావో బేటి పడావో అని గొప్పగా చెప్పుకోవడం తప్ప చేయడం ఏమీ లేదని, మరోవైపు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ శరన్ సింగ్ పై ఎందుకు చర్యలు చేపడుతలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్లో మహిళా రెజ్లర్లకు మద్దతుగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి సంఘీభావం తెలిపారు. మహిళ రెస్లర్లకు న్యాయం జరిగే వరకూ నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి మొండి వైఖరిని వీడి మహిళ రెస్లర్లకు క్షమాపణ చెప్పి బ్రిడ్జిభూషన్ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య,గంధం జోష్ణ నాగేశ్వరావు, మేకల అనాలా హనుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సదానంద్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ నియోజకవర్గం లో బషీరాబాద్, లో యాలాల, తాండూర్ , మండలాలలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మూడవ తేదీన రైతు దినోత్సవం గా రైతులు జరుపుకున్నారు ,ఈ సందర్భంగా రైతులు ఊరేగింపుగా వెల్లి రైతు వేదికల దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకొని సాధించుకొని పదో సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపు కున్నారు .ఘనంగా జరుపుకుంటున్నామని పలువురు నాయకులు తెలిపారు.

## ఘనంగా కరుణానిధి జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 03, ప్రజాపాలన: బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరుణానిధి జయంతి వేడుకలను శనివారం రోజు మంచిర్యాల పట్టణంలోని గాండ్ల తిలకేశ్వర సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుణానిధి మను వాదాన్ని దక్షిణాది ప్రాంతంలో వ్యాప్తి చెందకుండా అరికట్టడంలో కీలక పాత్ర పోషించిన బహుజన నాయకుడని తమిళనాడు రాష్ట్రంలో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలంతా సంఘటితమై రాజ్య అధికారం సాధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ కో కన్వీనర్ సంఘం లక్ష్మణ్ నాయకులు వడ్డేపల్లి మనోహర్ రంగు రాజేశం కునుకుంట్ల మల్లయ్య ఎండి ఇబ్రహీం శ్రీనివాస్ గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి కల్లపల్లి సంజీవ్ శేఖర్ రాసపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను గాలికి వదిలేసి సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది

బోనకల్, జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో రైతు సమస్యలను గాలికి వదిలేసి బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద ఉత్సవాల పేరిట రైతు దినోత్సవం జరుపుకోవడం విడ్డూరంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ మండిపడ్డారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో మండల కాంగ్రెస్,గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్ట్ కార్డ్ ఉద్యమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగారు. 2018లో అధికారంలో రావడం కోసం అమలు గాని హామీలను మేనిఫెస్టోలో చేర్చి అందులో ముఖ్యంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేటి వరకు కూడా రుణమాఫీ చేసిన దాఖలాలు ఎక్కడా లేవని ఎద్దేవా చేశారు. రైతు తీసుకున్న రుణంతోపాటు దానికి అదనపు వడ్డీతో కలిపి సుమారు లక్షల్లో అప్పు రైతు పేరిట ఉందని,వారు వ్యవసాయ పనులు నిమిత్తం మళ్ళీ రుణం తీసుకునే అవకాశం గత ఐదారు సంవత్సరాలుగా కెసిఆర్ లేకుండా చేశారని అన్నారు. ప్రతి రైతు తాము తీసుకున్న బ్యాంకు పేరు తీసుకున్న రుణంతోపాటు,వడ్డీ మొత్తం కలిపి ఈ పోస్ట్ కార్డుపై రాసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి పంపించాలని రైతులకు తెలియజేశారు. గత రెండు నెలల క్రితం మండల కేంద్రంలో పంట నష్టం పరిశీలించేందుకు వచ్చిన కేసీఆర్ ప్రకటించిన పదివేల రూపాయలు ఇంతవరకు కూడా జమ కాలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏకకాలంలో రుణమాఫీ,రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రకటించిన హామీ ప్రకారం హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన గుర్తు చేశారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా రైతు దినోత్సవం



ఇబ్రహీంపట్నం జూన్ తేది 3 ప్రజాపాలన ప్రతినిధి :రైతు బాంధవుడు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు రైతు దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు ఉత్సవాలల్లో రైతు బిడ్డ, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎడ్ల బండి పై ర్యాలీ విచ్చేసిన ఎమ్మెల్యే లిజాతీయ గితాలపణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ది(ఉచిన విద్యుత్తు, రైతుబంధు, రైతు భీమా మొదలైన పథకాల)గురించి వివరించి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు గతంలోని ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా, దేశంలో ఏ ఇతర రాష్ట్రాలలో లేని విధంగా పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. 2018 నుండి 2022 వరకు నియోజకవర్గంలోని 58,000 మంది రైతులలు 551.23 కోట్ల రూపాయలు రైతు బంధు రూపంలో లబ్ది పొందారు,రైతు భీమా పథకం ద్వారా 702 మంది రైతు కుటుంబాలకు 35.10 కోట్ల రూపాయలు లబ్ది పొందినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గ రైతాంగానికి కేసీఆర్ ప్రభుత్వం ద్వారా 800కోట్ల రూపాయలు లబ్ది పొందారని ఎమ్మెల్యే గారు తెలిపారు 4మంది రైతుల కుటుంబాలకు చెరో 5లక్ష చొప్పున 4రైతు భీమా(20లక్షల విలువ చేసిన) ప్రొసీడింగ్ లను ఎమ్మెల్యే గారు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటాచారి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మా రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సత్తయ్య, ఏఈఏ సత్యనారాయణ, ఎంపీపీలు పీ. కృపేష్, బుర్ర రేఖ, సర్పంచ్లు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతు బంధు కోఆర్డినేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సమస్యలను పరిష్కరించలేని వాళ్లు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు




బోనకల్ జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి:రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఏమీ వర్గబెట్టిందని సంబరాలు చేసుకుంటున్నారనీ వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు దేవుని పట్ల శ్రీనివాస్ శాస్త్రి బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ మండల యూత్ అధ్యక్షులు మందా నాగరాజు మండిపడ్డారు. రాష్ట్రంలో పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు ధాన్యాన్ని మార్కెట్ యార్డులలో రాశులుగా పోసి ఉంటే వాటికి సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడం ఈ రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే సమస్యలను పరిష్కరించ పోగా రైతులు మీద కపట ప్రేమ చూపిస్తూ సంబరాల పేరుతో రైతులను మోసం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతు వేదికల పేరుతో ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో పెట్టుకోవడానికి తప్ప రైతుకి ఉపయోగపడిన సందర్భం లేదనీ, ఈ తెలంగాణ ప్రాంతంలో రైతుబంధు కింద ఇచ్చే డబ్బులు పొలం దుక్కి దున్నడానికి కూడా సరిపోదని రైతులు అనేకమంది ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంలో రైతుకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేకపోగా రైతు సోదరులు తమ ఇంట్లో భార్య మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తుంటే కనీసం గిట్టుబాటు ధరను కల్పించలేని దౌర్భాగ్యస్థితి పది సంవత్సరాలు ఎక్కడా లేదు అదేవిధంగా రెండు మూడు నెలలు క్రితం బోనకల్లు మండలంలో మొక్కజొన్న రైతులను అకాల వర్షాలకు పంట నష్టపోయిన దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్న ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అంగు ఆరు బాటాలతో ఆ ప్రాంతంలో సీఎం కేసీఆర్ పర్యటన చేసి స్వయంగా ఒక ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించి నేటి వరకు ఒక రైతుకు కూడా ఒక రూపాయి కూడా నష్టపరిహారం అందని ఆ ప్రాంత రైతన్న ఆవేదన తెలిసుంటే దశాబ్ద ఉత్సాహంలో సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని, ఆనాడు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని ఆత్మహత్యలు చేసుకోకూడదని అధికారంలోకి వచ్చిన మరుక్షణం విధం గానికి వరాలు కురిపించిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అన్నమాట నిలబెట్టుకున్నరనీ, రైతు రుణమాఫీ రైతులకు 9 గంటల కరెంటు ఉచితం రైతు భార్య మెడలో బంగారం బ్యాంకులో పెడితే విడిపించిన మహానుభావుడు ఇప్పటికైనా రైతులను నిరుద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించకపోతే రైతు రుణమాఫీ చెయ్యకపోతే మీరు మేనిఫెస్టో పెట్టిన పథకాలు 1 కూడా అమలు చేయని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని డిమాండ్ చేశారు.

## ఓ అర్ యస్ తో "వడ దెబ్బ" కు నివారణ వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చు: మున్సిపల్ చైర్మన్ మొండితోక లత



మధిర జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వ్యవసాయం, పాడిపంటల అభివృద్ధి, రైతు దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమం మరియు సహాపంక్తి భోజనాలు నిర్వహణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో మధిర 2 సబ్ సెంటర్ పారా మెడికల్ బృందం హెల్త్ స్టాల్ ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొండితోక లత జయకర్ కమిషనర్ అంబటి రమాదేవి మండల వ్యవసాయశాఖ అధికారి అనిల్ కుమార్ మార్కెటింగ్ శాఖ అధికారి సత్యనారాయణ వివిధ శాఖల అదికారులు వివధ ప్రాంతంల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లత జయకర్ మరియు ఇతర శాఖల అధికారుల చేతుల మీదుగా ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఓరల్ రీ హైడ్రెషన్ ద్రావణం పాకిట్స్ రైతు సోదరులకు అందించినారు. ఈ సందర్బంగా చైర్మన్ లత జయకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎండ వేడి ఎక్కువగా వున్నది కనుక వడ దెబ్బ నుండి రక్షణ పొందాలి అని, నీరసం ఉన్న వారు ఓఆర్ఎస్ ప్యాకెట్ వాడాలి అని ప్రతి ఒక్కరు చలువ ఖద్దర్ దుస్తులు వాడాలి అని ఉదయం పొలం వెళ్లే రైతులు వడ దెబ్బ జాగ్రత్త లు పాటించండి, అని పలు విషయాలు సంపూర్ణంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి పరిధిలో ఉన్న అన్ని రైతు వేదికల వద్ద %శీతీం% డిపోలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కలిపిస్తున్నట్లు హెచ్ఎస్ లంకా కొండయ్య పిహెచ్ఎన్ పద్మావతి హెచ్ఇఓ గోవింద్ హెచ్వి కౌసెల్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఎ కొంగర వెంకటేశ్వరావు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ లతో పాటు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది ఎఎన్ఎమ్ వి విజయకుమారి

## రామన్నపాలెం రైతులకు జిలుగులు అందజేసిన జడ్పిటిసి చైర్మన్ కమల అన్న..



ఎరుపాలెం జూన్ 3 శనివారం (ప్రజాపాలన ప్రతినిధి ): మండల పరిధిలోని రామన్నపాలెం రైతు దినోత్సవం కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో రైతుల తో కలిసి సహబంతి భోజనాల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు పక్షపాతి, కర్షకుల పక్షపాతి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రైతు బంధు, రైతుభీమ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ,పంట నష్టపరిహారం లాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు రైతుల కోసం తీసుకువచ్చారని రైతుల గురించి ఆలోచన చేసే మంచి మనసున్న మహారాజు ముఖ్యమంత్రిఅని హర్షం వ్యక్తపరిచారు. తదుపరి రైతులకు జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ వ్యవసాయ మాజీ చైర్మన్ చావరామకృష్ణ ,పంబి సాంబశివరావు స్థానిక రైతులు రామన్నపాలెం లొ భారీ ట్రాక్టర్ ర్యాలీ ,బైక్ ర్యాలీ చేశారు . వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ,రైతుబంధు జనాంగము పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించిన ఎంపీపీ శిరీష...



ఎర్రుపాలెం జూన్ 3 శనివారం (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ నుండి రైతు దినోత్సవ ట్రాక్టర్ల ర్యాలీని ఘనంగాప్రారంభించిన ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష . అక్కడి నుండి రైతు వేదికదాకా భారీ ర్యాలీని కొనసాగించారు . ఎర్రుపాలెం క్లస్టర్ పరిధిలోని ఐదు గ్రామాల రైతులకు రైతుబంధు కింద 3,270 మంది రైతులకు రైతుబంధు పథకం కింద మొత్తం 26 కోట్ల 14 లక్షల 888 వేల 155 రూపాయలను రైతులకు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా రైతు బీమా పథకానికి సంబంధించి ముగ్గురు కు అందజేశారని ఇప్పటివరకు 2018 సంవత్సరం నుంచి 2023 వరకు 46 మంది రైతులకు బీమా సొమ్ము అందించామని చెప్పారు.ః మొత్తం రెండు కోట్ల 30 లక్షలు రైతు బీమా సొమ్ము అందజేసినట్లు ఏఈ దండమూడి ధాత్రి తెలిపారు. ఆ తదుపరి రైతుల యొక్క సూచనలు సలహాలు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి ఆవశ్యకతను గూర్చి రైతులకు వివరించారు అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతు కష్టనష్టాలను చూసిన మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అని రైతు పక్షపాతి అని 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో సాధించి రైతులకు అండదండగా ఉన్నారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు. ఎంపీటీసీ మస్తాన్వలి. రేమిడిచర్ల ఎంపీటీసీ ఎం అప్పమ్మ .రేమిడి చర్ల సర్పంచ్ చెన్నం రాజు పురుషోత్తం రాజు, మండల రైతు ఉపాధ్యక్షులు కత్తి రవి,తెల్ల పాలెం సర్పంచ్ పెరుగు రామకృష్ణ, కొత్తపాలెం సర్పంచ్ కత్తి నాగమణి ,రామాపురం సర్పంచి కొమ్మూరు గోపాల్రావు, ఇంకా అంగన్వాడి టీచర్లు ,కార్యదర్శులు,టిఆర్ఎస్ గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యులు ,మరియు మండల రైతు సమన్వయ సమితి సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు ,రైతు సోదరులు .మహిళలు అత్యంత సంఖ్యలో పాల్గొని ఈ రైతు దినోత్సవ కర్షకులతో కలిసి సహపంతి భోజనాల విందు ఆరగించారు..

## బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయానికి విరాళం



మేడిపల్లి, జూన్3 (ప్రజాపాలన ప్రతినిధి)రామంతాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు శ్రీ భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో జరుగు వార్షికోత్సవ కార్యక్రమానికి బీఎల్అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆలయ కమిటీ సభ్యులకు రూ 10 వేలు ఆర్థిక సహాయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ సందర్బంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ బీఎల్అర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పవన్ కుమార్, యాకంత్ , అరవింద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరులో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



మధిర రూరల్ జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోతెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ,రైతు సోదరులు అధికారులు కలిసి ఘనంగా రైతు ఉత్సవాలను నిర్వహించారు. గ్రామంలోని ఎడ్లబండ్లపై భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం రైతు వేదికలో రైతులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేష్ రూరల్ ఎస్సై శ్రీధర్ గ్రామ వ్యవసాయ అధికారి ప్రవల్లిక ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, నిదానపురం సర్పంచ్ కృష్ణారెడ్డి గ్రామ రైతు కన్వీనర్ కోట రాజేంద్రప్రసాద్ జిల్లా రైతుబంధు సభ్యులు చుంచు విజయ్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ రైతు నాయకులు కొల్లూరు శ్రీనివాసరావు మాదల శరత్ అల్లంకబాబు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్మిర్నేని వెంకటేశ్వరరావు గాలిబ్ సాహెబ్, కోదండరామ స్వామి దేవాలయ చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు, ఒలే సాహెబ్ గుర్రం భాస్కరరావు గుర్రం అచ్యుత్ రావు బిట్టు రామారావు నూతలపాటి శ్రీనివాసరావు కందుకూరు నాగబాబు సురేష్ దోర్నాల దినకర్ పగిడిపల్లి రాములు భద్రయ్య ముత్తయ్య, బుగ్గ వీడి కిరణ్ మాధల, కల్లూరు కోటేశ్వరావు గారుసురేష్ ఇంకా పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

## తల్లాడలో 100 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ..




తల్లాడ, జూన్ 3 (ప్రజా పాలన న్యూస్): దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించాలని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని తల్లాడలో ఘనంగా నిర్వహించారు. తల్లాడ, మల్లారం, మంగాపురం, రెడ్డిగూడెం, నారాయణపురం గ్రామాల నుంచి సుమారు 100 ట్రాక్టర్లతో బయలుదేరిన ర్యాలీని వీరమోహన్ రెడ్డి, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండీ. తాజుద్దీన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. రైతులు గతంలో ఆత్మహత్యలకు పాల్పడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా రైతు ధీమాగా బ్రతికే అవకాశం ఉందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం రైతు వేదిక వద్దకు ర్యాలీ చేరుకొని అక్కడ సంహపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఆర్డీవో సూర్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, తహాసిల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎస్సై సురేష్, ఈవో ఉమా, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జివిఆర్), జోనల్ ఛైర్మెన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఏఈవో గురుమూర్తి, వార్డ్ మెంబర్ తేల్లూరి రఘు, భారీగా రైతులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 04, జూన్ 2023

# అహింసా ప్రవక్త ఆకుపచ్చని ఆలోచనలు

మన మహాత్ముడు అహింసా ధర్మ ప్రవక్త మాత్రమే కాదు, హరిత ద్రష్ట కూడా. ఇంచుమించు మూడు దశాబ్దాల క్రితం గాంధీజీ రచనల సంకలనం 'ఇండస్ట్రియలైజ్ – అండ్ పెరిష్' చదువుతుండగా అందులోని కొన్ని వ్యాఖ్యలు నన్ను అమితంగా ఆకట్టుకున్నాయి. 'పాశ్చాత్య ప్రపంచం వలే పారిశ్రామికీకరణకు భారత్ పూనుకోవడాన్ని భగవంతుడు అడ్డుకోవాలి. ఒక చిన్న ద్వీప రాజ్య (ఇంగ్లాండ్) ఆర్థిక సామ్రాజ్యవాదం శృంఖలాలలో ప్రపంచం నేడు నలిగిపోతోంది. ముప్పై కోట్ల మందికి పైగా జనాభా ఉన్న ఒక దేశం ఇంగ్లాండ్ తరహా ఆర్థిక దోపిడీకి పూనుకుంటే అది ప్రపంచంపై మిడతల దండు దాడే అవుతుంది' (ఈ వ్యాఖ్యలు తొలుత 20, డిసెంబర్, 1928 'యంగ్ ఇండియా' సంచికలో ప్రచురితమయ్యాయి). పర్యావరణ ఉద్యమాల వెలుగులో ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తే అవి మరింతగా అర్థమవుతాయి. సహజవనరుల సాంద్ర, ఇంధన సాంద్ర పారిశ్రామికాభివృద్ధి విపరీత పోకడలకు వ్యతిరేకంగా గాంధీ చేసిన హెచ్చరికే ఆ వ్యాఖ్యల సారాంశం. మనుషుల దురాశా తత్వ విమర్శకుడుగా, వికేంద్రీకృత, గ్రామ–కేంద్రిత (తత్కారణంగా తక్కువ విధ్వంసకరమైన) ఆర్థిక వ్యవస్థ ప్రతిపాదకుడుగా, హానికరమైన, వినాశకరమైన ప్రభుత్వ విధానాలపై అహింసాయుత పద్ధతులలో పోరాట పథనిర్ణేతగా గాంధీ తమకు స్ఫూర్తిప్రదాత అని పర్యావరణ ఉద్యమాలు నొక్కి చెప్పుతున్నాయి. మన దేశ ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని రగిలించి, పెంపొందించిన చిప్కో, నర్మదా బచావో ఉద్యమాలను నిర్వహించిన వ్యక్తులు గాంధేయవాదులే. ఆలోచనలోనూ, కార్యాచరణలోనూ తాము గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తున్నామని వారు స్వయంగా చెప్పుకున్నారు. పాశ్చాత్య పర్యావరణ వేత్తలు మహాత్ముడిని తమ మార్గదర్శిగా అంగీకరించారు. 'స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్' అని ఘోషించిన ఆర్థికవేత్త ఇ.ఎఫ్ షూమాకర్ (1911–77) జర్మన్ గ్రీన్ పార్టీ సైద్ధాంతికవేత్తలు గాంధీ హరిత వివేచన ప్రభావితులే. కాలానికి ముందే ప్రభవించిన పర్యావరణవేత్తగా గాంధీజీ విశిష్టతను ధ్రువీకరించి, దృఢపరచడమే నా యీ వ్యాస లక్ష్యం. ఇందులో భాగంగా, మన ప్రస్తుత ఆందోళనలను ఎంతో ముందుగానే ఊహించిన ఆయన ఆలోచనలలోని కొన్ని ఇతర అంశాలను ప్రస్తావించదలుచుకున్నాను. మరీ ముఖ్యంగా వృక్షజాలం ప్రాముఖ్యత, ధరిత్రికి ఆకుపచ్చ ఆచ్ఛాదనం ఆవశ్యకత గురించి ఆయన చేసిన (ఎవరికీ పెద్దగా తెలియని) కొన్ని వ్యాఖ్యలను విపులంగా ప్రస్తావిస్తాను. 1925 డిసెంబర్‌లో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి గాంధీ వెళ్లారు. అదొక ఎడారి సీమ. ఆయన ఆతిథేయి జయకృష్ణ ఇంద్రాజీ ('గుజరాత్ రత్నం'గా ఇంద్రాజీని గాంధీ అభివర్ణించారు). 1849లో జన్మించిన జయకృష్ణ స్వీయ శిక్షణతో రూపొందిన వృక్ష శాస్త్రవేత్త. పోర్‌బందర్ సంస్థాన ఉద్యోగి (ఇదే సంస్థానాధిపతులకు గాంధీ పూర్వీకులు కూడా తమ సేవలందించారు). ధరిత్రికి అద్భుత శోభను సమకూర్చే వృక్ష సంపదపై భారతీయులలో ఆసక్తి కొరవడడం గాంధీజీ మిత్రునికి ఆశ్చర్యం గొలిపింది. ఆయన ఇలా వ్యాఖ్యానించారు: 'ఈ దేశంలోని అపార, వైవిధ్య పూరితమైన వృక్ష జగత్తు గురించి యూరోపియన్లు విపులంగా రాశారు. మరి నా దేశస్తులకేమో తమ గృహావరణంలోని మొక్కల గురించి గానీ తమ కాళ్లకింద నలిగిపోతున్న గడ్డి మొక్కల గురించి తెలిసింది దాదాపుగా పూజ్యం'. జయకృష్ణ ఆతిథ్యంలో గడిపిన అనంతరం గాంధీ ఇలా రాశారు: 'బర్డా కొండ ప్రాంతాల్లోని ప్రతీ చెట్టు గురించీ, ప్రతీ ఆకు గురించి జయకృష్ణకు బాగా తెలుసు. మొక్కల పెంపకంలో ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. ఆ కార్యక్రమానికి ఆయన అధిక ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కలను నాటి పెంచడం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన విశ్వసిస్తున్నారు ఈ విషయంలో ఆయన ఉత్సాహం, నమ్మకం అపూర్వమైనవి. ఆయన సహచర్యంలో అవి నాకూ సంక్రమించాయి'.జయకృష్ణ ఒక అందమైన ప్రదేశంలో గాంధీ చేత ఒక మొక్కను నాటించారు. 'ఇదే కచ్‌లో నేను నిర్వహించిన ఆనందదాయకమైన, ప్రయోజనకరమైన పని' అని మహాత్ముడు రాశారు. జయకృష్ణ చేస్తున్న కృషి గాంధీకి దక్షిణాఫ్రికా పట్టణం ఒక దానిలో తాను స్వయంగా చూసిన మార్పులను జ్ఞప్తికి తెచ్చింది. మహాత్ముడు ఇలా రాశారు: 'జోహాన్నెస్‌బర్గ్ కూడా ఇటువంటి ప్రాంతమే. అక్కడ ఒకప్పుడు గడ్డి మినహా ఏమీ పెరిగేది కాదు. అక్కడ ఒక భవనం కూడా ఉండేది కాదు. నలభై ఏళ్ల వ్యవధిలో అదొక స్వర్ణనగరంగా అభివృద్ధి చెందింది. అంతకు ముందు ఒక బకెట్ నీటి కోసం పన్నెండు అణాలు చెల్లించేవారు. కొన్ని సందర్భాలలో సోడా %––%నీటినీ కొనుక్కునేవారు. సోడా నీటితోనే తమ ముఖాలు, చేతులు కడుక్కునే సందర్భాలు కూడా ఉండేవి. ఇప్పుడు అక్కడ నీరు ఉన్నది, చెట్లు ఉన్నాయి. బంగారు గనుల యజమానులు మొదటి నుంచీ ఆ ప్రాంతాన్ని హరిత ప్రదేశంగా అభివృద్ధిపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. దూర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి నాటి, పెంచిన మొక్కలతో అక్కడ వర్షపాతం కూడా పెరిగింది. అడవులను నరికివేసిన చోట వర్షపాతం తగ్గడమూ, అడవులను అభివృద్ధిపరిచిన చోట వర్షపాతం పెరగడమూ సహజ ఉదంతాలు కదా'.కొన్ని సంవత్సరాల అనంతరం సబర్మతీ ఆశ్రమంలో ఒక రోజు రాత్రి గాంధీ కోరికపై తుమ్మ చెట్టు కొమ్మలను తీసుకువచ్చారు. 'వాటి చిన్ని ఆకులు అన్నీ నిద్రపోతున్నాయి' అని మహాత్ముని శిష్యురాలు మీరా బెన్ వ్యాఖ్యానించారు. దానిపై గాంధీ ఇలా ప్రతిస్పందించారు: 'చెట్లు కూడా మనలాంటి ప్రాణులే. మన మాదిరిగానే అవీ ఊపిరి పీలుస్తాయి, ఆహారం తింటాయి, నీళ్లు తాగుతాయి. మన మాదిరిగానే వాటికి కూడా నిద్ర పోవలసిన అవసరం ఉన్నది. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్న చెట్టు కొమ్మలు నరికి వేసి వాటి ఆకులు తెంచుకోవడం చాలా క్రూరమైన పని'. అలా రాత్రిపూట విశ్రమిస్తున్న చెట్టు కొమ్మలను తీసుకురావడం గాంధీకి చాలా బాధ కలిగించిందని మీరా బెన్ రాశారు. ఇంకా ఈ విషయమై ఇంగ్లీష్, గుజరాతీ భాషలలో ఏక కాలంలో ప్రచురితమైన ఒక వ్యాసంలో గాంధీ ఇలా రాశారు: 'కసాయివాడు కూడా కొంత మేరకు మానవీయ దృష్టితో వ్యవహరిస్తాడు. గొర్రె మాంసం తినడానికి ఇష్టపడే వ్యక్తి రాత్రిపూట నిద్రపోతున్న గొర్రెల మందను సంహరించడు. జంతువులు గానీ, మొక్కలు గానీ సృష్టిలోని ప్రాణులు అన్నిటి పట్ల మనం సమదృష్టితో వ్యవహరించాలి. కేవలం తన ఆనందానికే ప్రాధాన్యమిచ్చి, ఇతర ప్రాణుల శ్రేయస్సును పట్టించుకోనివాడు మనిషి కాదు. ఆలోచనారహితుడు'. సహజ వనరుల వినియోగంలో సంయమనం అవసరమని స్పష్టం చేసిన తరువాత భారతీయ సంస్కృతిలో చెట్టూ చేమకు గల సమున్నత స్థానాన్ని గాంధీ ప్రశంసించారు. ఆయన ఇలా రాశారు: 'వృక్షాలు, ఇతర చైతన్యశీల జీవులను పరిపూర్ణంగా గౌరవించే తత్వాన్ని భారతీయులు అలవరచుకున్నారు. అడవిలోని ప్రతీ చెట్టు వద్దకు వెళ్లి దమయంతి తన బాధను చెప్పుకున్న తీరును కవి వర్ణించాడు. శకుంతలకు పూల మొక్కలు, ఫల వృక్షాలే కాదు పక్షులు, జంతువులు కూడా ఆత్మీయ నేస్తాలే.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసిన కేశవానంద భారతి

మానవ సమాజం ఆటవిక స్థితి నుంచీ ఎన్నో దశల్ని దాటుకుంటూ, ఒడిదుడుకుల మధ్య ప్రజాస్వామికంగా పురోగమించడం కొనసాగుతూవుంది. కుటుంబ వ్యవస్థ, వ్యక్తిగత ఆస్తి, ఏర్పడిన తర్వాత, బలమున్నవాడిదే రాజ్యాధికారంగా కొనసాగింది. నలుగుర్ని కూడగట్టి, మిగతావారిని పాశవికంగా అణచివేసినవాడే రాజుగా మారేడు. ఇట్లా రాజ్యాధికారం వట్టుకున్నవాడికి పూజారివర్గం అండదండలందించి వారికి గొప్ప వంశచరిత్రను ఆపాదించి, దైవాంశ సంభూతులుగా కట్టుకథలు అల్లేరు. ఇకవారి యిష్టాయిష్టాల ప్రకారం పాలన నడిచేది. 'నరహంతలు ధరాధిపతులై చారిత్రమున ప్రసిద్ధికెక్కిరి' అన్నట్లుగా పాలన ఉండేది. ప్రజల జీవితాలు వారి నిరంకుశ పదఘట్టనలకింద నలిగిపోతుండేవి. అనంతర కాలంలో రాజుకు, మతాధికారులకూ మధ్య ప్రాభల్య పోరాటాలు నడిచేయి. ఈ క్రమంలో, రాజుల నిరంకుశత్వానికి చాలామంది ఎదురుతిరిగేరు. ప్రజలకు కూడా కొన్ని మౌలిక హక్కులు, రక్షణలు కావాలనే ఆకాంక్షలు పోరాటాల రూపంలో వెల్లువెత్తేయి . ఎన్నోవేల సంవత్సరాలు భిన్న రూపాలలో ఈ పోరాటాలు కొనసాగేయి. ఈ నేపథ్యంలోంచీ కొందరు, 'రాజుకు నిరంకుశ అధికారాలు లేవనీ, ప్రజలతో కుదుర్చుకున్న ఒప్పందం ఫలితంగా రాజుకు అధికారాలు వచ్చాయి కాబట్టి, పాలనకు ప్రజల సమ్మతి పునాదిగా ఉండాలనీ వాదించారు. ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రాణం పోసిన ఈ సామాజిక ఒడంబడిక సిద్ధాంత కర్తలు థామస్ హాబ్స్, జాన్ లాక్, రూసో అనేవారు. ఇవన్నీ ప్రజా విప్లవాలకు దారితీసేయి. చారిత్రాత్మక ఫ్రెంచ్ విప్లవం కూడా ఇందులో భాగంగానే చెప్పుకోవచ్చు. ఆక్రమంలో రాజు అధికారాలను పరిమితం చేస్తూ ప్రజాస్వామిక ఆకాంక్షలు ఊపిరి పోసుకుని, అనేక దేశాలలో ప్రజలకు ఓటుహక్కు సాధించారు. అయితే, ఎన్నికయిన ప్రభుత్వం తన ఇష్టానుసారంగా, తన ప్రయోజనాలకు, ఆశ్రిత పక్షపాతానికి అనుగుణంగా పాలన సాగించే ప్రమాదముంది. దీన్ని నివారించడానికి, చట్ట సమత్వాన్ని అమలు జరపడానికీ, రాజ్యాన్ని కట్టడి చేయాల్సిన సూత్రాలు అవసరమయాయి. ఈ ఆకాంక్షల ఫలితంగానే అనేక దేశాలు రాజ్యాంగాల్ని ఏర్పరచుకున్నాయి. ప్రస్తుత కాలంలో 'రాజ్యాంగం' అంటే, "సార్వభౌమాధికారం ప్రజలకు చెందే విధంగా, మౌలికమైన ప్రభుత్వ స్వరూప స్వభావాలనూ, వివిధ స్థాయిలు, విభాగాల సంస్థలమధ్య అధికారాలు, వీధుల విభజననూ, ప్రజల హక్కులు, బాధ్యతలు, పని చేయాల్సిన పద్ధతులను, పాలనలో ప్రత్యక్షంగామ లేదా పరోక్షంగా ప్రజల భాగస్వామ్యాన్నీ, రాజ్యాంగ సూత్రాలు ఉల్లంఘనలకు గురైనపుడు తీసుకోవాల్సిన పరిహార చర్యల వంటి అంశాల్ని నిర్దేశించే, అత్యున్నతాధికారమున్న మౌలిక చట్టం" గా చెప్పుకోవచ్చు. భారత రాజ్యాంగంలో ముఖ్యంగా న్యాయ వ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి, ప్రభుత్వ నియంత్రణ నుంచీ తప్పించారు. రాజ్యాంగం ఏర్పాటు చేసుకొవడం అంటే, పాలనలో ఉన్న ప్రభుత్వాలకు కొన్ని నియమ నిబంధనలను విధించడమే. ఐతే, ఈనియమ నిబంధనలను తుంగలో తొక్కి, రాజ్యాంగాన్ని కూడా తన ఇష్టప్రకారం మార్చుకునే అధికారం రాజ్య యంత్రాగానికి ఇచ్చినపుడు, రాజ్యాంగానికి అర్థం లేకుండా పోతుంది. కేశవానంద భారతి కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగాన్ని పరిరక్షించే పాత్ర వహించి, ఎన్నికయిన శాసనసభ తనఇష్ట ప్రకారం రాజ్యాంగాన్ని మార్చడానికి వీలులేదని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు పార్లమెంటుకు లేదని, భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే కీలకమైన తీర్పు ఇచ్చింది. ఇక్కడ ముఖ్యంగా ప్రస్తావించాల్సిన మరో అంశం, రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల్లో సూచించిన 'వనరుల సమాన పంపిణీ' సిద్ధాంతానికి అనుగుణంగా, సామాజిక ఆర్థిక న్యాయ సాధనకొనం, ఉత్పత్తిసాధనాల్ని ప్రజాపరం చేయడంకొసం, ప్రభుత్వం చేపట్టిన భూసంస్కరణల చట్టాల సవరణలను రద్దు చేయకుండా సమౌతల్యాన్ని పాటించడం ద్వారా, రాజ్యాంగాన్ని రక్షించడానికే కాకుండా సామాజిక న్యాయానికి కూడా సర్వోన్నత న్యాయస్థానం పెద్దపీట వేసింది. కీలకమైన ఈ తీర్పు అనేక ఇతర దేశాల న్యాయస్థానాల తీర్పుల్ని కూడా నేరుగా ప్రభావితం చేసి, దీన్ని తమ తీర్పుల్లో ఉటంకించడం జరుగుతోంది. చారిత్రాత్మకమైన ఈ కేసు ఈఏప్రియల్ కు యాభై ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా, భారత సమాఖ్య సర్వోన్నత న్యాయస్థానం 2023 ఏప్రియల్లో ఒకప్రత్యేకఅంతర్జాల పుటను ఏర్పాటు చేసింది. దీన్ని ఆవిష్కరిస్తూ, సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి, డివై చంద్రచూడ్ "మొత్తం ప్రపంచ న్యాయ వ్యవస్థ, భావితరాల పరిశోధకులూ చూసేందుకు వీలుగా, కేశవానంద భారతి కేసుకుకు సంబంధించి, అన్నీ లిఖిత పూర్వక ఫైళ్ళతో



కూడిన ప్రత్యేక అంతర్జాల పుటల్ని ఏర్పాటు చేశాం. యాభై ఏళ్లక్రితం ఇదేరోజున ఈ కేసుకు సంబంధించి తుది తీర్పు వెలువడింది''. అని ప్రకటించగానే సర్వోన్నత న్యాయస్థానం చప్పట్లతో మారుమోగింది. భారత సమాఖ్య రాజ్యాంగాన్నీ, తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన ఈ కేసు పూర్వాపరాల్ని చూద్దాం. భారతదేశం స్వాతంత్రం తర్వాత అనేక ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చింది. రాజ్యాంగాన్ని ఆమోదించుకుని గణతంత్ర రాజ్యంగా ఏర్పడ్డాక కూడా అనేకమంది చిన్నచిన్నచిన్న రాజులు, జమీందార్లు స్వతంత్రంగా వ్యవహరించేవారు. కొందరికి రాజభరణాలు కల్పించారు. కొన్నిటిని స్వాధీనం చేసుకున్నారు. అయినా ప్రజాస్వామిక ప్రక్రియ పూర్తికాలేదు. రాజ్యానికి భూమిశిస్తే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఆరోజుల్లో, భూమి శిస్తు తేలికగా వసూలు చేసుకోవడంకొసం బ్రిటీషువారు వందలాది ఎకరాల భూముల్ని జమీందార్లకు కట్టబెట్టేరు. వాస్తవంగా తమ శరీరకష్టంతో పంటలు పండించే రైతులకు భూమిపై ఎలాటి హక్కు లేకుండా, జమీందార్ల దోపిడీకి గురవుతుండేవారు. గణతంత్ర రాజ్యాంగం అవతరించిన తరువాతకూడా ఇదే స్థితి కొనసాగింది. ఆనాడు ప్రపంచవ్యాపితంగా సామ్యవాద భావనలు విస్తృతంగా వ్యాపించి ఉన్నాయి. ప్రపంచాన్ని కమ్యూనిష్టులు తీవ్రంగా ప్రభావితం చేసిన స్థితి. రష్యా, చైనా తదితర దేశాలలో విప్లవాలు చెలరేగాయి. వాటి ప్రభావం భారత దేశ తొలి ప్రధాని, సామ్యవాద లౌకికవాదాల్ని ఇష్టపడేనెహ్రూపై కూడా పడింది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో దేశాన్ని సామ్యవాద పథాన నడిపించాలని ఆశించాడు. రాజ్యాంగంలో పొందుపరచిన అధికారాల విభజన ప్రకారం వ్యవసాయం రాష్ట్రానికి చెందిన అంశం కాబట్టి, ఈ సవరణ రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తుంది. దాంతో వివిధ రాష్ట్రాలలో భూసంస్కరణ చట్టాలకు శ్రీకారం చుట్టేరు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల విభాగం అధికరణ 19 నుంచీ అధికరణ 31 వరకూ ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించడం జరిగింది. అధికరణం 19 ప్రజలందరికీ ఆస్తి సంపాదించడం, అధీనంలో ఉంచుకోవడం, అమ్మడం హక్కుగా గుర్తించింది. అధికరణం 31 ప్రకారం ప్రభుత్వాలు ప్రజల భూముల్ని స్వాధీనం చేసుకో గూడదు. ఇట్లా భూముల్ని ప్రభుత్వం స్వాధీనపరచుకోవడం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా ఉన్న ఆస్తిని కలిగిఉండే హక్కుకు వ్యతిరేకమని భూములు కోల్పోయినవారు హైకోర్ట్ లను ఆశ్రయించారు. అలహాబాద్, భూపాల్ హైకోర్టులు భూములు స్వాధీనం చేసుకోవడాన్ని సమర్థించగా, బీహార్ హైకోర్ట్ సవరణను చెల్లనిదిగా ప్రకటించింది. దీన్ని సమీక్షించిన సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నందున ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను సామ్యవాదం వైపు నడిపించే ఉద్దేశంతో భూసంస్కరణలను ముందుకు తీసుకు వెళుతున్నట్లుగా ప్రకటించి, రాజ్యాంగంలోని 368 అధికరణలో ఇచ్చిన రాజ్యాంగ సవరణ అధికారాన్ని ఉపయోగించుకొని, అధికరణం 31కి 31 ఎ , 31 బి అనే విభాగాలు చేర్చి భూసంస్కరణల చట్టం తీసుకు వచ్చారు.. 1951 లో జరిగిన ఈ తొలి రాజ్యాంగ సవరణ వెలువడగానే, తిరిగి ఈ సవరణలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. శంకరి ప్రసాద్ కేసు (1951) సజ్జన్ సింగ్ కేసు (1965) లలో, రాజ్యాంగంలోని 368 అధికారణాన్ని ఉపయోగించి రాజ్యాంగానికి సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. అంటే, ప్రాథమిక హక్కులతోసహా దేన్నయినా సవరించే అధికారం ఈ తీర్పు ద్వారా పార్లమెంటుకు దక్కింది. అనంతర కాలంలో సర్వోన్నత న్యాయ స్థానం గోలక్ నాథ్ కేసులో భిన్నమైన తీర్పు ఇచ్చింది. పంజాబ్ లోని జలంధర్ లో గోలక్ నాథ్ కుటుంబానికి 500 ఎకరాల భూమి ఉంది. ఇందులో వారసులయిన ఇద్దరు సోదరులు ఒక్కొక్కరు 30 ఎకరాలు ఉంచుకోవచ్చనీ, మిగిలినదంతా ప్రభుత్వం స్వాధీనపరచుకుంటుందనీ ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై నాడు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న తెలుగు వాడైన కోకా సుబ్బారావు ఆధ్వర్యంలోని రాజ్యాంగ ధర్మాసనం అంతకు ముందు ఇచ్చిన తీర్పులకన్నా భిన్నమైన తీర్పు ఇచ్చారు. ప్రాథమిక హక్కుల్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదనీ, ఆ అధికారం ఒక్క రాజ్యాంగ సభకు మాత్రమే ఉంటుందనీ పేర్కొన్నారు. అధికరణం 368 ప్రకారం చేసిన సవరణ రాజ్యాంగంలోని 13 వ అధికరణ ప్రకారం చట్టాలకు మాత్రమే వర్తిస్తుందనీ, ప్రాథమిక హక్కుల్ని తీసివేయడం లేదా తగ్గించడం కుదరదని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కుల్ని బలోపేతం చేసే విధంగా సవరణలు ఉండవచ్చుగానీ, ప్రాథమిక హక్కులకు భంగకరంగా రాజ్యాంగాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని ఈతీర్పు స్పష్టంగా పేర్కొంది. దీంతో, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులు ముఖ్యమని న్యాయస్థానం ప్రకటించింది. ఈ తీర్పులో న్యాయస్థానం ప్రాస్పెక్టివ్ ఓవర్ రూలింగ్ అనే అంశాన్ని ముందుకు తెచ్చింది. ఈతీర్పు ద్వారా అధికరణం 13 ద్వారా నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించిన రాజ్యాంగ సవరణాలను న్యాయస్థానం రద్దు చేసినా, ఈ రాబోయే కాలానికి వర్తించే సిద్ధాంతంగా పేర్కొనడం వలన గతంలో ప్రభుత్వానికి అనుకూలంగా ఇచ్చిన న్యాయస్థాన తీర్పులు రద్దుకావని చెప్పింది. దాంతో అంతకుముందు జరిగిన భూసంస్కరణలకు చట్టబద్ధత లభించినట్లయింది. శ్రీమతి ఇందిర అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలను మరింత వేగవంతం చేసింది. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి కొన్ని ముఖ్యమైన చట్టాలు చేసింది. వీటిని కూడ సర్వోన్నత న్యాయస్థానంలో సవాలు చేశారు. తను చేసే చర్యలకు రాజ్యాంగ బద్ధతకల్పించడంకొసం ఇందిరా గాంధీ ప్రభుత్వం రాజ్యాంగానికి మరికొన్ని సవరణలకు పూనుకొంది. ప్రజా సంక్షేమం దృష్ట్యా, సామాజిక న్యాయం, ఆర్థిక సామాజిక పురోగతి కొసం ఉత్పత్తి సాధనాల్ని ప్రజాపరం చేయడంలో భాగంగా ప్రయివేటు వ్యక్తుల ఆస్తులు, భూములు స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉండడం కోసం ఈ సవరణలు తెచ్చినట్లు పేర్కొన్నారు . 1971 లో చేసిన 24 వ సవరణ చట్టం ప్రకారం, ప్రాథమిక హక్కులతో సహా, రాజ్యాంగంలోని ఏభాగాన్నయినా సవరించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది. 25 వ సవరణ ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా తొలగించింది. 26 వ సవరణ చట్టం రాజభరణాలు రద్దు చేసింది. ఇవి ఇట్లా కొనసాగుతుండగా, రాజ్యాంగ చరిత్రలో మైలురాయిగా నిలిచిన కేశవానంద భారతి కేసు రంగంలోకి వచ్చింది. కేరళ రాష్ట్రంలోని కాసరఘడ్ జిల్లాలోని ఎదనుర మఠానికి చెందిననాలుగు వందల ఎకరాల భూమిలో ముడు వందల ఎకరాల భూముల్ని, 1969 లో సవరించిన కేరళ భూసంస్కరణల చట్టం 1963 ను అనుసరించి, 1970లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, రైతులకు కౌలుకు ఇచ్చింది. . ఇక్కడున్నమఠం ఆస్తులన్నీటినీ స్వామి స్వంతానికి వాడుకుంటున్నాడనే విమర్శలు కూడా రావడంతో, ఆయన ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లేందుకు కూడా సుముఖత వ్యక్తం చేయలేదు. ఇటువంటి దశలో కేశవానంద భారతికి న్యాయ సలహాదారుగా ఉన్న నంబియార్ అనే వ్యక్తి ఆయన్ని బలవంతాన ఒప్పించి, అప్పటికే ప్రముఖ న్యాయవాదిగా పేరున్న నానీబాయిపాల్కీవాలా అనే సర్వోన్నత న్యాయస్థానంలో వాదించే న్యాయవాదికి ఈ కేసు అప్పజెప్పేరు. ఈయనకు తోడుగా పాలీ నారిమన్, సోలీ సోరాబ్జీ అనే న్యాయవాదులు సహాయకులుగా ఈ కేసు చేపట్టేరు. అయితే, ఈవ్యాజ్యంలో వీరు నేరుగా భూసంస్కరణల చెల్లుబాటును ప్రశ్నించకుండా, భిన్నమైన అంశాల్ని లేవనెత్తేరు. మతపర అంశాల ప్రాతిపదికన భూసంస్కరణ చట్టాలు మఠం ఆస్తుల్లో జోక్యం చేసుకోవడానికి వీలు లేదని వాదించారు. భారత రాజ్యాంగంలోని 25 నుంచీ 28 వరకూ ఉండే అధికరణాలు మత స్వేచ్ఛను బలపరుస్తున్నాయి. ఈప్రకారం ప్రతి వ్యక్తీ తనకు ఇష్టం వచ్చిన మతాన్ని ఎంచుకోవచ్చు. మత అభివృద్ధికి అవసరమైన ధార్మిక సంస్థలను స్థాపించుకోవచ్చు. వాటికి ఆస్తుల సంపాదన, నిర్వహణ హక్కు ఉంది. వాటిపై పన్నులు విధించకూడదు. ఆ అధికరణల్ని ప్రాతిపదికగా తీసుకొని, సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం వేసేరు. ఈ కేసువలన, ప్రాథమిక హక్కుల్ని సవరించడంద్వారా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు పార్లమెంటుకు ఉందా అనే ప్రశ్న ప్రధానంగా ధర్మాసనం ముందుకు వచ్చింది. సర్వోన్నత న్యాయస్థానం చరిత్రలో తొలిసారిగా, మొత్తం అప్పుడున్న పదహారుమందిలో పదముగ్గురు న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటు చేశారు. . ఈ కేసును నిరవధికంగా అరవై ఎనిమిది రోజులపాటు విచారించారు. సుదీర్ఘంగా జరిగిన విచారణలో డెబ్బైకి పైగా భిన్న దేశాల రాజ్యాంగాల్ని కూడా న్యాయస్థానంలో పరిశీలించారు. కేసు విచారణను ముగించి, 1973 ఏప్రియల్ 24 న తీర్పు వెలువరించారు. సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి, ఈ కేసులో రాజ్యాంగ ధర్మాసనానికి అధ్యక్షత వహించిన జస్టిస్ సీక్రి మరుసటి రోజు రిటైర్ కానున్న సందర్భంలో, రాజ్యాంగ ధర్మాసనానికి ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షునిగా ఉండేట్లయితే తుదితీర్పు ఇచ్చి తీరాలనే నిబంధనను అనుసరించి, ఆయన పదవీ విరమణకు కొన్ని గంటల ముందుగా ఈతీర్పు ఇచ్చారు. ఏడు వందల పుటలకు పైగా ఉన్న ఈతీర్పు ఒక్క న్యాయమూర్తి మెజారిటీతో వెలువడింది. ఆరుగురు ఒకవైపు, ధర్మాసనానికిఅధ్యక్షత వహించిన ప్రధాన న్యాయమూర్తితో సహా ఏడుగురు మరోవైపు తీర్పు ఇచ్చారు. రాజ్యాంగపు మౌలిక స్వరూపాన్నీ, ప్రాథమిక హక్కులనూ మార్చడం కుదరదని, పార్లమెంటు చేసిన ఏచట్టాన్నిగానీ సవరణనుగానీ సమీక్షించే అధికారం న్యాయస్థానానికి ఉందనీ విస్పష్టంగా ప్రకటించింది. అంటే రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత సర్వోన్నత న్యాయస్థానానిదే నని ధర్మాసనంలోని అత్యధికులు స్పష్టపరిచారు. రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు ఉన్న హక్కును అంగీకరిస్తూ, రాజ్యాంగానికి ఆత్మవంటి ప్రవేశికతో సహా ప్రాథమిక హక్కులు, సమాఖ్య స్ఫూర్తి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వంటి ముఖ్య అంశాలను మార్చడానికి వీలు లేదని చెప్పింది. ఈతీర్పు భారతదేశ రాజ్యాంగపు ఔన్నత్యాన్ని, స్థిరత్వాన్ని నిలబెట్టింది. ఇంతకీ స్వామీజీ ఈ కేసు గెలిచ్చాడా లేదా అన్నది కూడా ముఖ్యమే. ఇరవైనాలుగవ రాజ్యాంగ సవరణ ద్వారా అధికరణం 368(3)తో సంబంధమున్న అధికరణం 13 లోని ఒకటవ నిబంధన చెల్లుబాటును, ఆప్రకారం చేసిన కేరళ భూసంస్కరణల చట్టం చెల్లుబాటును ఈ తీర్పు ఆమోదించిన కారణంగా, సర్వోన్నత న్యాయస్థానం కేశవానంద భారతికి సంబంధించిన మఠం ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడం చెల్లుబాటయేట్లు చేసింది. తద్వారా కేశవానంద భారతికి ప్రయోజనం ఏమీ ఒనగూడలేదుకానీ, ఈ కేసులో పార్లమెంటు దఖలు చేసుకున్న నిరపేక్షాధికారానికి కళ్ళెం పడింది. దేశానికి సంబంధించి, పార్లమెంటు కంటే అత్యున్నతమైన రాజ్యాంగపు స్థాయిని నిలబెట్టడంలోనూ, సర్వోన్నత న్యాయస్థానికి ఉన్న రాజ్యాంగ సమీక్ష అధికారాన్ని స్థిరపరచడంలోనూ, ఈ తీర్పురాజ్యాంగ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచింది. అనంతర కాలంలో వివిధ దేశాలలో రాజ్యాంగానికి, ప్రభుత్వానికీ మధ్య బేధాభిప్రాయాలు వచ్చిన సందర్భాలలో ఈ తీర్పును ఉటంకిస్తూ అక్కడి న్యాయస్థానాలు రాజ్యాంగాన్ని పరిరక్షించడం జరుగుతోంది. ఈవిధంగా మొత్తం వ్యవస్థలపై ప్రభావం చూపి, ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేసిన ఈతీర్పు వెలువడడానికి మూలకారకునిగా, రాజ్యాంగ రక్షకునిగా, కేశవానంద భారతి చరిత్రలో శాశ్వితంగా నిలిచిపోయాడు.

– **అనిసెట్టి శాయికుమార్**

## గంథం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



మేడిపల్లి, జూన్ 3 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ కామాక్షిపురం కాలనీకి చెందిన ఆటో మెకానిక్ యూసుఫ్ -జరినా కుమారుడు అప్పు(19) అనారోగ్యంతో మరణించాడు. మరణ వార్తవిన్నక అతని ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబానికి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,మద్దురి శ్రీనివాస్,మహేందర్,మనీష్ ,తుట్ నరసింహ,మల్లేష్ పాల్గోన్నారు.

## నూతనకల్లులో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు..: హాజరైన డీసీఎంఎస్ చైర్మన్ రాయల..



తల్లాడ, జూన్ 3 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో భారీగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రైతు బీమా, రైతు బంధు, మిషన్ కాకతీయ తదితర మహోత్తర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతు వేదికలో ఆదర్శ రైతులను శాలువాలతో సన్మానించారు. రైతులందరూ గ్రామ ప్రజలతో కలిసి సంహపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీవో సూర్య నారాయణ, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, గంగాదేవిపాడు వైస్ సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, ఎంపీటీసీ బానోతు మోహన్, మన్సూర్ తండా సర్పంచ్ మాలోతు కళ్యాణి, ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, నాయుడు శ్రీనివాసరావు, తమ్మినేని పాపారావు, ఏఈఓ త్రివేణి, కళ్యాణపు కృష్ణయ్య, కల్యానపు వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహింపట్నం జూన్ తేదీ 3 ప్రజాపాలన ప్రతినిధి :రంగా రెడ్డి జిల్లా నీఇబ్రహీం పట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సి పాలిటీ లోని మన్నెగూడలో ఎన్.ఎస్.ఆర్ నగర్ నుండి ఎం.ఎం కుంట వరకు బీ.టీ రోడ్డు విస్తరణ పనులకు రాగన్నగూడలో రాఘవేంద్ర కాలనీలో సేవరేజ్ వాటర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబీ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మున్సిపల్ చైర్మన్ అనురాధ రాంరెడ్డి కౌన్సిలర్లు మర్రి మాధవి, కుంట ఉదయశ్రీ, కళ్యాణ్ నాయక్, రేవల్లి హరిత, కమిషనర్ షాబీర్ అలీ, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి, హెచ్.ఎం.డీ.ఏ అధికారి వెంకన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బృందం బడిబాట





మధిర జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యం లో లిబడి బాటలికార్యక్రమం నిర్వహించటం జరిగిందిప్రభుత్వ పాఠశాలల బలోపేతం ,నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భం గా బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించుకునే తలంపుతో లిబడి బాటలి మొదటిరోజు కార్యక్రమంలో భాగం గా ఈ రోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ను కలుసుకుని పిల్లలందరిని తమ పాఠశాలలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేసారు.లి ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విలక్ష్మీ రాజ్యం, ఎం.రాజు అంగన్వాడీ టీచర్లు అమృత, విజయకుమారి, ఇందిర,నిర్మల, ప్రశాంతి,విజయలక్ష్మీ, కుమారి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓ అర్ యస్ తో "వడ దెబ్బ" కు నివారణ వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చు: మున్సిపల్ చైర్మన్ మొండితోక లత



మధిర జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వ్యవసాయం, పాడిపంటల అభివృద్ధి, రైతు దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమం మరియు సహపంక్తి భోజనాలు నిర్వహణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి ఆధ్వర్యంలో మధిర 2 సబ్ సెంటర్ పారా మెడికల్ బృందం హెల్త్ స్టాల్ ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొండితోక లత జయకర్ కమిషనర్ అంబటి రమాదేవి మండల వ్యవసాయశాఖ అధికారి అనిల్ కుమార్ మార్కెటింగ్ శాఖ అధికారి సత్యనారాయణ వివిధ శాఖల అదికారులు వివధ ప్రాంతంల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లత జయకర్ మరియు ఇతర శాఖల అధికారుల చేతుల మీదుగా ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఓరల్ రీ హైడ్రెషన్ ద్రావణం పాకిట్స్ రైతు సోదరులకు అందించినారు. ఈ సందర్భంగా చైర్మన్ లత జయకర్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరు ఎండ వేడి ఎక్కువగా వున్నది కనుక వడ దెబ్బ నుండి రక్షణ పొందాలి అని, నీరసం ఉన్న వారు ఓఆర్ఎస్ ప్యాకెట్ వాడాలి అని ప్రతి ఒక్కరు చలువ ఖద్దర్ దుస్తులు వాడాలి అని ఉదయం పొలం వెళ్లే రైతులు వడ దెబ్బ జాగ్రత్త లు పాటించండి, అని పలు విషయాలు సంపూర్ణంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి పరిధిలో ఉన్న అన్ని రైతు వేదికల వద్ద డిపోలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కలిపిస్తున్నట్లు హెచ్ఎస్ లంకా కొండయ్య పిహెచ్ఎన్ పద్మావతి హెచ్ఇఓ గోవింద్ హెచ్వి కౌసెల్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఎ కొంగర వెంకటేశ్వరావు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ లతో పాటు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది ఎఎన్ఎమ్ వి విజయకుమారి ఆశ కార్యకర్తలు రజిని, సమీప, సుజాత మున్సిపాలిటీ ఆరోగ్య సిబ్బంది వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రెజ్లర్లను లైంగికంగా వేధించిన బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేయాలి: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్



ఇబ్రహీంపట్నం జూన్ తేది 3 ప్రజాపాలన ప్రతినిధి: రేజర్లను మానసికంగా లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ ను తక్షణమే అరెస్టు చేసి మహిళా రేజ్లర్లకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎన్నో బంగారు పతకాలు సాధించి జాతీయ జెండాను రెపరెపలాడిస్తూ దేశం కోసం పోరాడిన రేజర్లను మానసికంగా, లైంగికంగా వేధించిన ఎంపీ బ్రీజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా భేటీ బచావో బేటి పడావో అనే నినాదం ఇస్తున్న మోడీ ఢిల్లీ నడిబొడ్డున మాకు న్యాయం చేయాలని గత రెండు నెలల నుంచి దీక్ష చేస్తున్న మహిళా రేజర్లకు న్యాయం చేయకుండా, కనీసం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రధాన మోడీకి సిగ్గుచేటు అని విమర్శించారు. ఎంతో కష్టపడి పైకొచ్చి ఇతర దేశాలపై పోరాడుతున్న మహిళా రేజర్లకు రక్షణ కల్పించలేని మోడీ దేశంలో ఉన్న మహిళలకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. రోజురోజుకు దేశంలో మహిళలపై అగత్యాలు అత్యాచారాలు జరుగుతున్న స్పందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. న్యాయం చేయాలని నూతన పార్లమెంట్ భవనాన్ని దగ్గర పోయి కోరిన వారిని అక్రమంగా అరెస్టులు, లాఠీచార్జి , దీక్ష శిబిరాన్ని భగ్నం చేయడం సిగ్గుచేటు అని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ఇప్పటికైనా మోడీ తక్షణం స్పందించి ఎంపీ బ్రిడ్జి భూషణ్ తక్షణమే ను అరెస్ట్ చేసి మహిళా రేజ్లర్లకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**రైతు దినోత్సవం సందర్భంగా కర్షకులతో కలిసి సంహపంక్తి బోజనాలు కార్యక్రమానికి హాజరు**



బోనకల్ జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి: రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపుమేరకు జూన్ 2 నుండి 22 వరకు జరుపు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ మూడవ తారీకు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా శనివారం ముష్టికుంట్ల రైతు వేదికలో రైతు దినోత్సవం కర్షకులతో కలిసి సంహపంక్తి భోజనాలు కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై రైతులతో కలిసి గ్రామంలో ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని రైతుబంధు, రైతు బీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, పంట నష్ట పరిహారం లాంటి ఎన్నో కార్యక్రమాలను రైతుల కోసం తీసుకువచ్చారని రైతుల గురించి ఇంత గొప్పగా ఆలోచించే ఆయనకి మనం అందరం అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ షేక్ బిజాన్ బి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, నాయకులు బంధం నాగేశ్వరరావు, కొనకంచి నాగరాజు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## జేఎస్ఎస్ అధ్వర్యంలో క్వీజ్ పోటీలు..

**బహుమతులు పంపిణీ చేసిన డైరెక్టర్ రాధాకృష్ణ..**



తల్లాడ(ఖమ్మం), జూన్ 3 (ప్రజా పాలన న్యూస్): జీ.-20 జన భాగీదారి ఈవెంట్ ఒకటే భూమి-ఒకటే కుటుంబం - ఒకటే భవిష్యత్ అనే నినాదంతో ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమంలో శనివారం జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం పట్టణంలో శ్రీరాంనగర్, ముస్తఫానగర్, కొత్తగూడెం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు ఎంటర్ ప్రేన్యూర్ షిప్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థపాక స్లోగన్ రైటింగ్ కంపిటేషన్ నిర్వహించి ఆయన బహుమతులు అందించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ప్రజలందరిని భాగసములను చేసి చైతన్య వంతులనుగా తీర్చి దిద్దాలని, భారత జాతి ఖ్యాతి ప్రపంచానికి చాటి చెప్పేవిందంగా తయారు కావాలని,ప్రతి ఒక్కరు స్వయం శక్తితో ఎదగాలన్నారు. .ప్రతివారిలోని ఆలోచనశక్తి పెంపొందించి దేశానికి ఉపయోగపడే నైపుణ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ,రిసోర్స్ పర్సన్స్ రాజమణి, రజియా జాస్మిన్, కవిత, చాందిని, శాంతి, నాగేశ్వరావు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నం గోవిందం



మధిర జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం భర్త శ్రీమాన్ కాలం వీరభద్రం, శ్రీమాన్ బెజవాడ రాఘవరావు ధర్మపత్ని రాజేశ్వరి, శ్రీమాన్ కొల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని కోటేశ్వరి, కుమారుడు సత్యనారాయణ, శ్రీమాన్ రామడుగు రామాచారి ధర్మపత్ని లీలావతి కుమారుడు హరికృష్ణ వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేయడం శుభదినం అని పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణిగా అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## తెలంగాణలో రైతే రాజు తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి




మధిర జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మడిపల్లి గ్రామంలో రైతు దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మడుపల్లి రైతు వేదికలో రైతు దినోత్సవంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీమతి విద్యాలతా వెంకట రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలోనే రైతు లేనిదే ఏ ప్రభుత్వాలు లేవని రైతు రాజని రైతు కష్టపడ పండించిన పంట రైతులు ఆనందం ఉన్న ప్రభుత్వంలో తెలంగాణ ప్రభుత్వం అని రైతు కోసం అనేక సంక్షేమ ఫలాలు తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన ఇలాంటి ప్రభుత్వానికి రైతులు ఎప్పుడు వెన్నంటే ఉంటూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలాల్లో రైతు బీమా అనేక విత్తనాలు రైతు కోసం దేశంలోనే ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రతి గిన్నెను కొనుగోలు చేయడం శుభదినముగా ఆమె తెలిపారు తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులందరికీ రైతు దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ వరలక్ష్మి ఓంకార్ పలువురు రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రైతు దినోత్సవం సందర్భంగా బారి ఎడ్లబండి ర్యాలీ



మధిర రూరల్ జూన్ 3 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో దినోత్సవం సందర్భంగా రైతు వేదికలో రైతు దినోత్సవం కర్షకులతో కలిసి సంహపంక్తి బోజనాలు కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు జూన్ 2 నుండి 22 వరకు జరుపు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ మూడవ తారీకు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా లిరైతు వేదికలో రైతు దినోత్సవం కర్షకులతో కలిసి సంహపంక్తి భోజనాలులి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులతో కలిసి మధిర నియోజకవర్గ కేంద్రంలో భారీ ఎడ్ల బండి ర్యాలీ చేసారు అనంతరం రైతు వేధికలో మాట్లాడుతూ రైతు పక్షపాతి, కర్షకుల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని రైతుబంధు, రైతు బీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, పంట నష్ట పరిహారం లాంటి ఎన్నో కార్యక్రమాలను రైతుల కోసం తీసుకువచ్చారని రైతుల గురించి ఇంత గొప్పగా ఆలోచించే మన మంచి ముఖ్యమంత్రి కి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# బాబు గారి వాడకం... భలే ఉంది..

## నమ్మిన వారిని నట్టేట ముంచేవాడు చంద్రబాబు

**బాబోరి మొసలి కన్నీళ్లు..**

**కోడెల మీద అపార ప్రేమ..**

**కోడెల శివరాంకు నో టికెట్ చెప్పిన చంద్రబాబు..**

**సత్తెనపల్లి ఇంచార్జ్ గా కన్నా..**







పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 3 (ప్రజా పాలన ప్రతినిధి): వాడుకుని వదిలేయడంతో చంద్రబాబును మించినవాళ్లు లేరు అనేది దేశవ్యాప్తంగా తెలిసిందే. తనకు అవసరం ఉంటె ఆకాశానికి ఎత్తేసి తరువాత మొహం చాటేయడంతో ఆయన్ను మించినవాళ్లు లేరని మరొక్కసారి స్పష్టమైంది. వాస్తవానికి చంద్రబాబుకు మాజీ స్పీకర్ సత్తెనపల్లి ను నుంచి గెలిచిన కోడెల శివప్రసాద్ అంటే అపారమైన ప్రేమ చూపిస్తారు. చూపిస్తారో నటిస్తారో తెలియదుకానీ టిడిపి ప్రభుత్వం దిగిపోయిన కొన్నాళ్ళకు కోడెల శివప్రసాద్ తన పిల్లలు చేసిన అరాచకాలకు బాధ్యత వహించవలసి వచ్చింది. వాస్తవానికి ఆయన్ను ఇనుమేట్ల గ్రామంలో పోలింగ్ రోజున ప్రజలు తరిమి కొట్టడం, ఇంతా దెబ్బలు కాసినా అయన ఎన్నికల్లో ఓడిపోవడం తెలిసిందే. ఆఖరుకు ప్రభుత్వ ఆఫీస్ కుర్చీలు సైతం అయన కుమారుడు శివరామ ఎత్తుకురావడమే కాకుండా సత్తెనపల్లిలో వీధి వ్యాపారుల నుంచి సైతం మామూళ్లు వసూళ్లు చేసిన అరాచకాలు.. తరువాత ఆయన కేసులు ఎదుర్కొని అవమానాలు పాలై చివరకు ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అయన చనిపోయాక అది ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపణలు చేసి అయన పార్థివ దేహాన్ని హైదరాబాద్ పార్టీ ఆఫీసులో ఒకరోజు....మంగళగిరి పార్టీ ఆఫీసులో ఒకరోజు....నరసరావుపేట లో ఒక రోజు ఇలా 3 రోజులు ఆయన శవంతో రాజకీయం చేసారు చంద్రబాబు. ఆ తరువాత శివరాంను ఓదార్చి నీ పొలిటికల్ కెరీర్ నేను చూసుకుంటాను అంటూ రెండు.. రెండంటే రెండే ... కన్నీటి బొట్లు కుడికన్ను నుంచి కార్చి వెళ్లిపోయారు. ఇక అక్కడ మళ్ళీ తమ పార్టీ నుంచి పోటీ చేయడానికి ఎవరూ లేకపోవడం, శివరాం ను గానీ పోటీ చేస్తే ఇనుమెట్ల సీన్ మళ్ళీ రిపీట్ అవుద్దని భయం ఇవన్నీ కలగలిసి ఆ తరువాత శివరాం ను కనీసం ఎపాయింట్మెంట్ కూడా ఇవ్వకుండా దూరం పెట్టారు . తాజాగా సత్తెనపల్లి ఇంచార్జ్ గా కన్నా లక్ష్మీనారాయణను నియమించి శివరాం రాజకీయ భవిష్యత్ కు మంగళం పడేసారు. అంటే కోడెలను వాడుకున్నారు.. ఆయన చనిపోయాక ఆయన కుటుంబానికి కెరీర్ క్లోజ్ చేసేసారు .. అదన్నమాట బాబుగారి వాడకం..

# ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



బాపట్ల ప్రజాపాలన రూరల్ జూన్ 3: బాపట్ల మండలం కొండుబోట్లపాలెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ సముదాయము నందు జీవ ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ...

ధ్వజ స్తంభంలి అంటే

హిందూ దేవాలయాలలో ఒక భాగం. ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణం చేసిన తరువాత దైవదర్శనం చేసుకోవటం ఆచారం. ధ్వజ స్తంభం దగ్గర కొట్టే గంటను బలి అంటారు. ఒకప్పుడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవి. వీటి ఆధారంగా, ఏ గుడినో, పల్లెనో చేరుకొని ప్రజలు అక్కడ తలదాచుకొనేవారు. ఇప్పుడా అవసరం లేకపోయినా కార్తీకమాసములో ప్రజలు ధ్వజస్తంభం మీద ఆకాశదీపం వెలిగించి మహాదాత మయూరధ్వజుని గౌరవిస్తున్నారు. ఇంటి ముందు ఎవరైనా అడ్డంగా నిలబడితే, ఏమిటలా ధ్వజస్తంభంలా నిల్చున్నావు అంటుంటారు. కానీ ఆలయమనే దేహానికి గర్భాలయాన్ని ముఖంగాను, ధ్వజస్తంభాన్ని హృదయంగాను పోలుస్తారు. ఆలయ ప్రాకారాలు చేతులవంటివి. నిత్యహారతులు జరిగే దేవాలయాలలో షోడశోపచార పూజావిధానం జరగాలంటే ధ్వజస్తంభం తప్పనిసరి. దీపారాధనలు, నైవేద్యం వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా చేయాలి. దేవాలయాలలో నిర్మలమైన వాతావరణం, భగవద్ధ్యానం వంటివి మానసిక ప్రశాంతత కలిగిస్తాయి. ఆలయంలో మూలవిరాట్టు ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంతే ముఖ్యం. ధ్వజస్తంభం ఉంటేనే దేవాలయానికి ఆలయత్వం ఉంటుంది. లేకపోతే అవి మందిరాలు అవుతాయి. పూర్తయిన విగ్రహాన్ని కొంతకాలం ధాన్యంలో దాచుతారు. దానిని ధాన్యాధివాసం అంటారు. అలా కొన్నాళ్లు గడిచాక తీసి నీళ్లలో దాచుతారు. దానిని జలాధివాసం అంటారు. కురుక్షేత్రంలో మయూరధ్వజుని త్యాగానికి ప్రతిరూపమే ఆలయాల ముందున ధ్వజస్తంభం అన్నారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు, ధర్మరాజు కలిసి మయూరధ్వజుని యొక్క దాన గుణాలను పరీక్షించగా, తన భక్తిని మెచ్చిన శ్రీకృష్ణుడు మయూరధ్వజునికి యుగయుగాలలో ఆలయాల ముందు ధ్వజస్తంభంగా పూజలందుకోవాలని వరం ఇచ్చినట్లు ఎమ్మెల్సీ వివరించారు. దాని ఫలితమే దేవాలయాల ముందున్న ధ్వజస్తంభం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్ల తో పాటు గ్రామ పెద్దలు ప్రజలు అధికారులు, పాల్గొన్నారు.

## ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

నూజివీడు, జూన్ 03, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం శ్రీనివాస మహల్ సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు.



ఈ సందర్భంగా వైసిపి ఏలూరు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు పిళ్ళాచరణ్ మాట్లాడుతూ ప్రతి శనివారం ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఉదయగిరి కృపారావు, ట్రస్టు సభ్యులు పేదలకు అన్నసంతర్పణ నిర్వహించటం అభినందనీయమన్నారు. గడచిన 50 వారాలుగా నిర్విరామంగా ప్రతి శనివారం పేదలకు అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమం అని తెలిపారు. ఇలాంటివి భవిష్యత్తులో మరో రెండు మూడు ప్రాంతాలలో అన్నసంతర్పణ చేసేందుకు ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రణాళికాబద్ధంగా ముందడుగులు వేయాలని సూచించారు. కరోనా కష్టకాలంలోనూ అదరక, బెదరక పోషకాహారం, పండ్లు, భోజనాలు, సానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేసి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉదయగిరి కృపారావు, తుక్కులూరు సర్పంచ్ తొమ్మండ్రు బుజ్జి, వైసీపీ యువనేత ఆదినారాయణ, అధికార వైసిపి నాయకులు, కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలహాస్టల్ డే వేడుకలు




బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 3 బాపట్ల టౌన్ లో కలెక్టరేట్ రోడ్ లోని డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల లో ఈరోజు సాయంత్రం కాలేజ్, హాస్టల్ డే వేడుకల ఘనంగా నిర్వహించామన్నారు. ఈ వేడుకల లో కళాశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల విద్యార్థుల ను ఉద్దేశించి అమూల్య మైన సందేశానికి ఇచ్చారు అన్నారు. ఈ కార్ర్యమానికి ని ముఖ్య అతథులుగా డాక్టర్ కిషోర్ ఇందుకూరి సీఈఓ సీడ్స్ డైరీ ప్రొడక్ట్స్ హైద్రాబాద్, డాక్టర్ పి. సాంబశివరావు డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ , డాక్టరు ఏ మణి డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కళాశాల లెక్చరర్స్, హాస్టల్ వార్డెన్ సౌజన్య, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# అగ్నిగుండంలా మండుతున్న ఎండలు

## శుక్రవారం 45 డిగ్రీలు, శనివారం 46 డిగ్రీలు

## నిర్మానుష్యంగా రహదారులు



బాపట్ల ప్రజాపాలన రూరల్ జూన్ 3: సూర్యుడు మన నెత్తి మీదనే ఉన్నాడా...? అనేలా వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఒక్కసారిగా భానుడి ప్రతాపం తో ప్రజలు ఎండ తీవ్రతను తట్టుకోలేక పోతున్నారు. ఉదయం 5.30 నిమిషాలకే బయట నిప్పులు కురిసేలాగా ఎండమండుతోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా ఎండలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేసవి సెలవులు కావడంతో అందరూ ఇంటి పట్టునే ఉన్నారు. చిన్నారులు ఒకేచోట ఉండలేక బయటకు వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకునేలా ఎండలు మండిపోతున్నాయి. మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. బాపట్ల జిల్లాలో పరిస్థితి అయితే అగ్నిగుండంలా మారింది. మండుతున్న ఎండలపై ప్రజాపాలన ప్రత్యేక కథనం ఇది.

**ఎండ తీవ్రత నుండి ఎలా తప్పించుకోవాలి?**

అత్యంత వేడి ఉష్ణోగ్రతలు నమోదయ్యే సమయాల్లో ఇంట్లోనే ఉండాలి. వదులుగా ఉండే లైట్ కలర్ డ్రెస్సులు మాత్రమే ధరించాలి. నీరు లేదా స్పోర్ట్స్ డ్రింక్స్ ఎక్కువగా తాగాలి. ఆల్కహాల్, కెఫిన్కు వీలైనంత దూరంగా ఉండాలి. బయటకు వెళ్లాల్సి వస్తే నీడ ఉన్న ప్రదేశాల్లోనే కూర్చోవాలి. చల్లగా ఉండటానికి ఫ్యాన్లు లేదా ఏసీలు వినియోగించాలి. ఎండదెబ్బకు గురై కింద పడిపోతే వెంటనే వైద్య సహాయం కోసం కాల్ చేయాలి. వారిని చల్లగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లాలి. వారికి గాలి విసురుతూ చల్లని నీటిని చర్మంపై పోయాలి. వడదెబ్బకు గురైన వారు అపస్మారక స్థితిలోకి వెళ్లకుండా ఉంటే వారికి మంచినీరు లేదా స్పోర్ట్స్ డ్రింక్స్ ఆఫర్ చేయాలి. వారి బ్రీతింగ్, హార్ట్ రేట్ సాధారణ స్థితి వచ్చేంతవరకు జాగ్రత్తగా చూసుకోవాలి. అప్పటికీ వారి పరిస్థితి మెరుగుపడకపోతే ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**ఇతర అంశాలపై దృష్టి మళ్లించాలి..!**

చిన్నారులు బయటకు వెళ్లకుండా ఇంటి పట్టునే ఉండి పుస్తకాలు చదవడం, యోగా, చదరంగం తదితర అంశాలపై దృష్టి మళ్లించి, నైపుణ్యాలు నేర్పిస్తే శారీరకంగా, మానసిక చురుకుదనం పెరుగుతోంది. ఇందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**వడదెబ్బకు ముఖ్య కారణాలు**

కొన్ని మందులు ఉష్ణోగ్రతను నియంత్రించే శరీర సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తాయి, ఇది హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. వృద్ధులు, చిన్నపిల్లలకు వడదెబ్బ ముప్పు అధికంగా ఉంటుంది. ఎందుకంటే వీరి శరీరం తీవ్ర ఉష్ణోగ్రతలకు త్వరగా సర్దుకుపోలేదు. గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం, డయాబెటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువ. ఆల్కహాల్ సేవించేవారు, బిగుతైన వస్త్రాలు ధరించేవారు, వేడిని అధికంగా గ్రహించే దుస్తులు వేసుకునేవారు కూడా ఎండలో తిరిగితే వడదెబ్బ ప్రభావం రెట్టింపు అవుతుంది.

**వైద్యులు ఏమి చెబుతున్నారంటే...?**

ఎండకు పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలి. చిన్నపిల్లలు ఏ కొద్దిగా ఎండ బారిన పడినా ప్రమాదకరం. మధ్యాహ్నం ఇళ్లలోనే ఉండేలా చూడాలని, సాధ్యమైనంత వరకు పళ్ల రసాలు, కొబ్బరినీళ్లు, ఉప్పు కలిపిన మజ్జిగ తాగిస్తూ ఉండాలి. ఇంటిలో గ్లూకోజ్, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలి. ఏకొద్దిగా బయటకు వెళ్లినా వీటిని తాగేతే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**నిర్మానుష్యం గా రోడ్లు...**

బాపట్ల లో ఎటు చూసినా మధ్యాహ్నం వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తూ కర్ఫ్యూ విధానాన్ని తలపిస్తున్నది. ముఖ్యంగా ఆర్టీసి అవస్థలు అంతా ఇంతా కాదన్నట్టు ఉంది. పాపం డ్రైవర్ల పాట్లు వర్ణనాతీతం. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయండి. లేకుంటే ప్రయాణాలు వాయిదా వేసుకుంటే మంచిది. ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ముఖ్యంగా, ఫీల్డ్ లోపనిచేసే వారి పరిస్థితి ఆందోళన కరంగా కన్పిస్తోంది. తాత్కాలిక ఉపశనానికి శీతలపానీయాల్ని ఆశ్రయిస్తున్నారు. ఇక మందుబాబులు అయితే బీర్లు ను పొంగిస్తూ సేదతీరుతున్నారు. ఇదే అదునుగా చేసుకుని బార్ షాపులలో బీర్లను ఎమ్మార్పీ దరకంటే రెట్టింపు వసూలు చేస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కు అయితే ఇదో ఆదాయ వనరుగా మారింది. మండే ఎండలు తో వృద్ధులు, రోగులు, బాలింతలు, పిల్లలు కొంచం జాగ్రత్త అంటూ అంతా ముందస్తు హెచ్చరికలు తో అప్రమత్తం చేస్తున్నారు.

## జగన్ రెడ్డికి ప్రచార పిచ్చి తారస్థాయికి చేరింది: ముద్దరబోయిన




నూజివీడు, జూన్ 03, ప్రజాపాలన ప్రతినిధి: జగన్ రెడ్డికి ప్రచార పిచ్చి తారస్థాయికి చేరిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ యంత్రసేవ పథకాన్ని ప్రవేశపెడుతున్న జగన్ సదరు ట్రాక్టర్లన్నిటి కార్యక్రమం ప్రారంభం అయ్యే చోటికి తరలించి అక్కడి నుంచి విడుదల చేయడం వల్ల రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. జగన్ రెడ్డి ఆ పథకాన్ని కొత్తగా ఏమి తీసుకురాలేదని గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రైతురథం పేరుతో ఇచ్చిన పథకాన్ని దాదాపు రెండు సంవత్సరాలపాటు నిలుపుదల చేసి తర్వాత ప్రవేశపెట్టారన్నారు. రైతు సంఘాలకు వైయస్సార్ యాత్ర సేవా పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు అధికార పార్టీ నాయకులు, అధికారులు చెబుతున్న గత సంవత్సరం విడుదల చేసిన వైయస్సార్ యంత్రసేవ, రైతు రథాలు ఏమైపోయాయి ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. తాజాగా మంజూరు చేసిన ట్రాక్టర్లు సైతం వారి అనుచరులకే రైతు సంఘాల పేర్లతో కట్టబెట్టారని వారిని సైతం మండువేసవిలో రోహిణి కార్తిలో జగన్ ప్రచార పిచ్చితో నిలబెట్టడం దారుణం అన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు రైతులను మండుటెండలో నిలబెట్టి కార్యక్రమం ప్రారంభించిన ప్రదేశం నుండి ట్రాక్టర్లను ఇవ్వడం వల్ల అనేకమంది ఇంటికి వచ్చి అస్వస్థతకు గురైన సందర్భాలు ఉన్నాయన్నారు. అంతేగాక వేలాది లీటర్ల డీజిల్ ఖర్చును వృధాగా చేశారని, ఆయన ప్రచార పిచ్చికి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ప్రభుత్వ ఖజానా నుంచి కాకుండా తన సొంత ఖర్చుతో చేస్తే తప్పు లేదని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తగదని జగన్ రెడ్డి ప్రభుత్వానికి ముద్దరబోయిన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్త అరెస్ట్



ప్రజా పాలన బాపట్ల రూరల్‌బీ జూన్ 3: బాపట్ల మండలం, నందిరాజు తోట గ్రామానికి చెందిన జొన్న గోపయ్య అలియాస్ గోపి అనే అతను తన భార్య అనగా మృతురాలు అయిన జొన్న కృష్ణవేణి వేరొకరితో ఫోన్లో మాట్లాడుతుందని అనుమానిస్తున్నట్లు. ది. 25.03.2023 వ తేదీన రాత్రి భర్త గోపయ్య అలియాస్ గోపి, మరిది శివబాబు, మామ బిక్షాలు అనుమానంతో మృతురాలు అయిన కృష్ణవేణిని ఎవరితో మాట్లాడుతున్నావ్ ఫోన్ ఎక్కడ ఉంది అని అడగ్గా, ముందు లేదని చెప్పగా, ముగ్గురు కలసి కృష్ణవేణిని చిత్రా హింస పెట్టగా, ఫోన్ ఇచ్చినది. కృష్ణవేణిని తన భర్త, మరిది, మామ ముగ్గురు కలిసి నువ్వు బ్రతకటానికి వీలు లేదని పీక మీద కాలు వేసి తొక్కి ఇంకా చావనందున పక్కనే ఉన్న కరెంటు వైరు తెచ్చి కృష్ణవేణి మెడకు చుట్టి మృతురాలు అయిన కృష్ణవేణి ని ముగ్గురు కలిసి చంపినారు. దానిని ఆత్మహత్యాగా చిత్రీకరించినారు. ఎస్పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి వెంకటేశులు పర్యవేక్షణలో కేసును ఛేదించిన బాపట్ల రూరల్ పోలీసులు. దానికి గాను మృతురాలు అయిన కృష్ణవేణి తల్లి ఉప్పాల సుజాత ఇచ్చిన రిపోర్టు మేరకు బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ వేణు గోపాలరెడ్డి దర్యాప్తు చేసి, ముద్దాయిలు అయిన జొన్న గోపయ్య అలియాస్ గోపి, శివబాబు, బిక్షాలు, ముగ్గరిని బాపట్ల రూరల్ సి.ఐ శనివారం నాడు అరెస్టు చేసినారు. బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాల రెడ్డిని, ఎస్ఐ వెంకట ప్రసాద్ ని మరియు సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించినారు.

## తెదేపాతోనే మహిళా సంక్షేమం సాధ్యం: టిడిపి మార్టూరు మండల మహిళా అధ్యక్షురాలు ఉప్పుటూరి ఉమాదేవి



మార్టూరు(పర్చూరు), జూన్ 03, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీతోనే మహిళా సంక్షేమం సాధ్యమవుతుందని, తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల మహిళా అధ్యక్షురాలు ఉప్పుటూరి ఉమాదేవి అన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, మహానాడులో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మినీ ఎన్నికల మేనిఫెస్టో, "భవిష్యత్తుకు గ్యారెం టీ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మార్టూరు పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళ లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, అధినేత చంద్రబాబు "మహాశక్తి" పేరిట అద్భుతమైన మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. మహి ళా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. స్వయం సహాయక పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి, మహిళలు ఆర్థిక పరి పుష్టి సాధించేలా చేసిన ఘనత తెదేపాదేనని పేర్కొన్నారు. వైకాపా పాలనలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో, మహిళలు ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే, అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక అమలు చేసి చూపుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లిక, శివ, శ్రీదేవి, ఆది లక్ష్మి, ఉమామహేశ్వరి, శ్రీజ, విజయ, శ్రీజా,రాధిక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే: ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, జూన్ 03, ప్రజాపాలన : ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, రెండు రోజులు గా విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, తగిన చర్యలు తీసుకోక పోవడం సరికాదని, విద్యుత్ శాఖ అధికారులు తీరుపై, చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. చీరాల మున్సిపల్ పరిధిలోని ఇటీవల ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోవటం, విద్యుత్ తీగలు తెగి, విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడటం వంటి పరిస్థితులు, నెలకొన్న పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే బలరామ్ పర్యటించారు. సెయింట్ ఆన్స్ స్కూల్ రోడ్డు మార్గంలో, ఇటీవల వీచిన ఈదురు గాలుల ధాటికి విరిగి పడ్డ స్తంభాలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పరిస్థితిని పర్యవేక్షించి, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని విద్యుత్ అధికారులను ఆదే శించారు.ఎమ్మెల్యే బలరామ్ వెంట,మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, సల్లూరి అనిల్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డి.ఈ. ఐసయ్య, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## సి పి ఆర్ ద్వారా ప్రాణాపాయం తప్పించవచ్చు.- ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ బాబూరావు



చీరాల, జూన్ 03, ప్రజాపాలన : గుండె నొప్పి వచ్చిన వారికి, సిపిఆర్ ద్వారా,ప్రాణాపాయం తప్పించవచ్చని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరం చైర్మన్, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు, ప్రేమ హాస్పిటల్ అధినేత, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ బాబూరావు తెలియజేశారు. చీరా ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, రోటరీ ఇండోర్ స్టేడియంలోని షటిల్ బ్యాడ్మింటన్ ఆటగాళ్లకు గుండె జబ్బులు రాకుండా, తీసుకోవలసిన జాగ్రత్త లు, ఆహారం, వ్యాయామం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. గుండె జబ్బుల గురించి,వాటి నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై, డా.బాబూరావు అవగాహన సదస్సు నిర్వహించారు.గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన ఆహారం,చేయవలసిన వ్యాయామా లు, గుండెనొప్పి వస్తే, అంబులెన్స్ వచ్చే లోపల, చేయవలసిన ప్రథమ చికిత్స గురించి వివరంగా తెలియ జేశారు. ఒక మనిషి గుండె బొమ్మ ను చూపిస్తూ, హార్ట్ స్ట్రోక్ వస్తే అంబులెన్స్ వచ్చే లోపల చేయవలసిన ప్రథమ చికిత్స గురించి, సిపిఆర్ డెమో ద్వారా చూయించి, క్రీడాకారు లచే సిపిఆర్ మోడల్ చేయించి, వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్య క్షులు, ప్రముఖ హృద్రోగ నిపు ణులు డా.ఐ. బాబూరావు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలు దాసు రామకృష్ణ, డా. శంకర రెడ్డి, తుపాకుల నాగేశ్వరరావు, షటిల్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవితకు విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కృషి

**విద్య వెలకట్టలేని ఆస్తి - నార్త్ జోన్ డిఎస్ పి కడలి వెంకటేశ్వరరావు**

గోకవరం,ప్రజాపాలన జూన్ 3: భావితరాలకు వెలకట్టలేని ఆస్తి ఏదైనా తల్లిదండ్రులు పిల్లలకి ఇచ్చారంటే అది ఒక్క విద్య మాత్రమేనని రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోకవరంలో దాసరి వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధితో పాటు నాట్ జోన్ డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్య, పరిణతి చెందిన సంస్కార బోధనతో భావితరాల వారికి విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేలుబాట అవుతుందన్నారు. కొందరి లోకోక్తిని ఉదహరిస్తూ ఏడాది గురించి ఆలోచిస్తే ఓ వరి మొక్కను, దశాబ్దం గురించి అయితే వఅక్షంగా రూపుదాల్చే మొక్కను నాటాలని, శతాబ్దం గురించి అయితే నాణ్యమైన విద్యను అందించాలని మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, దాసరి చిన్నబాబు, గాజింగం సత్తిబాబు పేర్కొన్నారు. గుణాత్మకమైన విద్యను అందించడం ద్వారా అనేక అద్భుతాలు సృష్టించవచ్చునని , నర్సరీ నుంచి పిల్లలకు బావవ్యక్తీకరణ స్వేచ్ఛను కల్పించాలని, అప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుందని మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్ అన్నారు. విద్యార్థులతో మమేకమైతూ వారి ఆలోచనలకు అనుగుణంగా సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రపోదించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర వీరబాబు తెలిపారు. విలువలతో కూడిన విద్య మంచి వ్యక్తిని ఏర్పరుస్తుందని, దీంతో ఆ విద్యార్థి శరీరం, మనస్సు , ఆత్మ ఆరోగ్యకరమైన అభివృద్ధి చెందుతాయి, ఫలితంగా మంచి వ్యక్తిత్వం , పాత్ర ఏర్పడుతుంది. అలాంటి విద్యార్థులే సమాజాన్ని, దేశాన్ని మంచిగా మార్చగలరని అందుకే రేపటి పౌరులకు మెరుగైన విద్య అందించడం సమాజాన్ని, దేశాన్ని , ప్రపంచాన్ని జీవించడానికి మెరుగైన ప్రదేశంగా మార్చడంలో సహాయపడుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్, పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, అక్షింతల రాజా అన్నారు. విద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నర్సరీ నుండి విద్యార్థులకు విద్యుత్ తో పాటు ఐఐటి ఫౌండేషన్, కంప్యూటర్ క్లాసులు, అబాకస్, క్లాసికల్ డాన్స్, కరాటే, యోగ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమని మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, మాజీ ఎంపిటీసీ పులపర్తి బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ డి ప్రసాద్, గ్రామ ప్రముఖులు దాసరి ధర్మరాజు బదిరెడ్డి అవతార్ మెహర్ బాబా, పాలంకి సాయిబాబా, బదిరెడ్డి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో సైకిల్ దినోత్సవం

గోకవరం ప్రజాపాలన, జూన్ 3: మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సైకిల్ దినోత్సవం సందర్భంగా సైక్లింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రతిరోజు సైకిల్



తొక్కడం వల్ల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శరీరానికి ఫిట్ గా ఉంచడంలో సైక్లింగ్ ప్రముఖ పాత్ర వహిస్తుందని, బరువు తగ్గడానికి, కండలు బలంగా మారడానికి, కొవ్వును కరిగించడానికి సైక్లింగ్ సాయం చేస్తుందని, ఒక గంటసేపు సైక్లింగ్ చేస్తే 300కేలోరీలు కరుగుతాయని మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్ అన్నారు. సైక్లింగ్ వల్ల నడుము కింది భాగానికి బలం చేకూరుతుందని, కాళ్ళు బలంగా తయారవుతాయి. కీళ్ళపై ఎక్కువ ఒత్తిడి పడనీయకుండా కాలి కండరాలకు బలాన్ని అందిస్తుందని, కాళ్ళు బలంగా మారితే సైక్లింగ్ చేసే సామర్థ్యం మరింత పెరుగుతుందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి అన్నారు. మనసుకు ఉల్లాసాన్ని అందించే హార్మోన్లు అయిన ఎండార్ఫిన్లను ఉత్పత్తి చేయడంలో సైక్లింగ్ ఉపయోగపడుతుందని, ఎండార్ఫిన్ల వల్ల మంచి ఫీలింగ్ వస్తుందని, ఈ కారణంగా ఒత్తిడి, యాంగ్జాయిటీ తగ్గిపోతాయి సైక్లింగ్ చేస్తున్నప్పుడు మనసంతా ముందున్న గమ్యం మీదే ఉంటుందని, అందువల్ల మీలో ఫోకస్ పెరిగి, శరీర బ్యాలన్స్ ను పెంచడం, శరీరంతో సరైన కోఆర్డినేషన్ పెంచడం వంటి విషయాల్లో సైక్లింగ్ హెల్ప్ చేస్తుందని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు, చింతల అనిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.మేరికృప , ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు , పంచాయతీ ఈ.ఓ.టంకాల శ్రీనివాస్, అబ్రహం, పి.హెచ్.ఎన్.భారతి, పవన్, రమణ, సూర్య , ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్‌లు దగ్గర పడడంతో ప్రజలను మోసం చేసేందుకు కొడాలి డ్రామాలు ప్రారంభం: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : ఎలక్షనులు దగ్గర పడడంతో ప్రజలను మోసం చేయడాకి గుడివాడ మెసగాడు కొడాలి నాని డ్రామ షోలు ప్రారంభించాడని, మేము కట్టిన టిడ్కో ఇల్లుకు ఇతగాడు ఏమి ఫీకాడో అందరికి తెలుసునని ఇదుగో టిడ్కో ఇల్లు పంపిణి చేస్తునం, అదిగో పంపిణి చేయడాకి మహానగరం మోసగాడు వస్తునడంటు మోసం మాటాలు చేబుతున్నరని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వ్యాగంగా వ్యాఖనించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ టిడిపి హయంలో టిడ్కో ఇల్లు 80శాతం పూర్తిచేసి క్రేంద ప్రభుత్వం గైడ్‌లైన్ ప్రకారం మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అప్పటి మున్సిపల్, రెవెన్యూ అధికారులు 8.913 మందికి లాటరీ ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. నేడు అందులో 1600 మందిని అనార్హులుగా చేసి మిగిలిన వారికి ఇస్తామని చేప్పాడం, అంటే వాటిని రూ.4లక్షలకు అమ్మకాలు చేయడానికి నాని భీనామీలు సిద్ధంగా ఉంటే దానికి అధికారులు కూడ అమ్ముడు పోయేందుకు సిద్ధంగా ఉండడం దారుణమన్నారు. నేడు కలెక్టర్, ఆర్‌డివో, మున్సిపల్ కమిషనర్లు ఎందుకు లబ్ధిదారులను తొలగించారో చెప్పాలన్నారు. అంటే గతంలో ఇచ్చిన అధికారులు తప్పు చేశారన మీ ఉదేశమన్నారు. మీ కట్టిన ఇల్లకు కొడాలి నాని బిల్డంప్ ఎమిటన్నారు. రెపో, మపో వచ్చే సియం జగన్ సభకు ప్రతి లబ్ధిదారులు వెళ్ళి మౌళిక వసుతులు లేకండా ఇక్కడ ఎలా నివాసలు ఉండాలో ప్రశ్నించాలన్నారు. గుడివాడను గత 20సంIIలుగా ప్రజలను నమించి మోసం చేస్తున్న మాజీ మంత్రి కొడాలి ఎలక్షనలు దగ్గర పడే సమయానికి రూ800కోట్లు తీసుకోచ్చి అభివృద్ధి చేస్తానని మళ్ళి ప్రజలను మోసం చేసేందుకు వస్తునడని ప్రజల గుర్తు పెట్టుకోవలన్నారు. జగనన్న కలనీ కోసం 180 ఏకారలు తీసుకుని దానికి మట్టినీ ఫిలింగ్ చేసింది కొడాలి భీనామీలు కాదన్నారు అందులో రూ25 కోట్లు అక్రమంగా సంపాధించి విశాఖపట్నం, బెంగుళూరు, హైదరబాద్‌లలో అస్తులు సంపాధించలేదన్నారు. టిడ్కో ఇల్లు కంటించింది చంద్రబాబు అయితే అక్కడ రాజశేఖరెడ్డి విగ్రహం పెట్టడానికి మీ సిగ్గుగా లేదన్నారు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వత నీకు అండగా నిలబడ ప్రతి అధికారి, నీ భీనామీలకు జైల్ కూడ తప్పదని హెచ్చారించారు. టిడ్కో ఇల్లు పంపిణి చేసినప్పుడు ప్రతి లబ్ధిదారుడు వెళ్ళి మౌళిక వసుతులు ఏర్పాటు చేయకుండా 4సంIIలు ఏమి చేశారని ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షనలో కనబడే కొడాలి నానికి బుద్ధి చేపి నాకు ఒక్క ఆవకాశం ఇస్తే రౌడిలు, ప్రజలను మోసం చేసిన అధికారులకు బుద్ధి చేబుతన్నారు. అనతరం ఒరిస్సాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళ్ళు అర్పించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మాజీ కౌన్సిలర్లు శొంఠి రామకృష్ణ, పొట్లూరి వెంకటకృష్ణారావు, నాయకులు మజ్జాడ నాగరాజు, జబీన్, రెడ్డి షణ్ముకం, దారపురెడ్డి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె మరిన్నీ సేవ కార్యక్రమాలు నిర్వహించాలి: పాదచారులు



గుడివాడ : జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) గుడివాడలో ఇప్పటికే అనేక సేవా కార్యాక్రమలు నిర్వహించి డాక్టరెటును సాధించి, నేడు వేసవిలో ప్రయాణికులకు చల్లని నీరు, మజ్జిగ అందించేందుకు డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమాని పలువురులు పాదచారలు అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జనసేన నాయకుడు ఆర్‌కె అధ్వర్యంలో డొక్క సీతమ చలివేంద్రాంలో మజ్జిగ పంపిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయండం సమాజానికి దేశానికి పనిచేయడమేన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కార్యకర్తగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ , నూనె అయ్యప్ప, గంటా అంజి, చరణ్, నాగసాయి, పట్టణ ప్రముఖులు, పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : ఈ నెల 5వ తేదిన రూరల్ మండలంలోని మల్లాయపాలేంలోని హజరత్ సయ్యద్ సాలార్‌షా ఔలియా ఖాదరీ అధ్వరంలో జరిగే ఉరుసు మహోత్సవంలో పత్రి ఒక్క ముస్లిం పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యలయంలో మల్లాయిపాలేం ముస్లిం మతపెద్దలు ఈ నెల 5న జరిగే ఉరసు కార్యక్రమంలో పాల్గొలని రావిని కోరారు. అనంతరం అయన ఉరుసు ఉత్సవానికి రూ. 20వేలు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : రూరల్ మండలం పరిధిలోని మల్లయ్యపాలెంలోని టిడ్కో గృహాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వివిధ శాఖల అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోర్జి సూర్యనారాయణ, వైసీపి పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు ఎం.వి నారాయణరెడ్డి, అధికారులు నిరీక్షణరావు, రామోజీ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## దాతల చేయూత అభినందనీయం: ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్

**మజ్జిగ పంపిణీ చేసి, దాతలకు అభినందన**



చీరాల, జూన్ 03, ప్రజాపాలన : వేసవి తీవ్రత సమయంలో ప్రజల దాహార్తి తెరిచేందుకు, చల్లని మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేసేందుకు మానవతా సంస్థ చేస్తున్న సామాజిక సేవకు, దాతల చేయూత అభినందనీయమని, మానవతా సంస్థ చైర్మన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు.స్థానిక గడియారపు స్తంభం సెంటర్లో మానవతా సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో, శ్రీరామ మెడికల్స్ అధినేతలు మద్దాల వేణుగోపాలరావు, హేమంత్ ల ఆర్థిక సహకారంతో, చల్లని మజ్జిగ మంచి నీరు పంపిణీ చేసే కార్యక్రమాన్ని, ప్రముఖ సీనియర్ న్యాయవాది హేమంత్ కుమార్ ప్రారంభించారు. దాతలు మద్దాల వేణుగోపాలరావు, హేమంత్, దాతల కుటుంబ సభ్యుల ను అభినందించారు. మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని, వేసవి తీవ్రత ఉన్నంతవరకు, ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని కొనసాగి స్తామని, సంస్థ అధ్య క్షులు ఎ.నాగ వీరభద్రాచారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఎస్ యలమందారెడ్డి, ఏ. రామారావు, వి.జగన్మోహన్రావు, మద్దాల వేణుగోపాలరావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# "బాలయ్య 108" పై మేకర్స్ నుంచి అదిరే అప్డేట్.!




ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనీల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం కోసం అందరికీ తెలిసిందే. మరి బాలయ్య కెరీర్ లో 108వ సినిమాగా చేస్తుండగా భారీ అంచనాలు ఈ చిత్రంపై అయితే నెలకొన్నాయి. ఇక ఇదిలా ఉండగా మేకర్స్ అయితే ఇప్పుడు సాలిడ్ అప్డేట్ ని ఫ్యాన్స్ కి అందించారు. ఈ జూన్ లో బాలయ్య బర్త్ డే కానుకగా అదిరే ట్రీట్ లు రెడీగా ఉన్నాయి అంటూ మేకర్స్ ఇప్పుడు సాలిడ్ అప్డేట్ ని అందించారు. అన్న వస్తుండు అంటూ మాస్ ఈ బర్త్ డే కి మామూలుగా ఉండదు అంటూ అప్డేట్ అందించారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం థమన్ అందిస్తుండగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం ఈ ఏడాది దసరా కానుకగా రిలీజ్ కాబోతుంది.

# సూపర్ స్టార్ చివరి మూవీ రెడీ ఫర్ రిలీజ్



సూపర్ స్టార్ కృష్ణ మృతి చెందిన విషయాన్ని అభిమానులు ఇంకా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇటీవల కృష్ణ పుట్టిన రోజున ఆయన నటించిన మోసగాళ్లకు మోసగాళ్లు సినిమా ను రీ రిలీజ్ చేసి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. మహేష్ బాబు వంటి సూపర్ స్టార్ ను ఇండస్ట్రీకి ఇవ్వడం వల్ల కృష్ణ గురించి ఎప్పుడు చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి కృష్ణ గురించి వార్తలు మీడియాలో ప్రధానంగా చర్చ జరుగుతున్నాయి. సూపర్ స్టార్ కృష్ణ చివరి చిత్రం ఏంటి అంటే శ్రీశ్రీ అంటూ అంతా సమాధానం చెప్పారు. కానీ ఇక నుంచి కృష్ణ చివరి సినిమా ఏంటి అంటే మరో సినిమా పేరు చెప్పాల్సి ఉంటుంది. చాలా సంవత్సరాల క్రితం కృష్ణ నటించిన ఒక సినిమా అనివార్య కారణాల వల్ల విడుదలకు నోచుకోలేదు. ఇప్పుడు ఆ సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధం అయ్యారు. 'ప్రేమ చరిత్ర కృష్ణ విజయం' అనే టైటిల్ తో కృష్ణ చివరి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కన్నడ దర్శకుడు హెచ్ మధుసూదన్ దర్శకత్వంలో 2007 సంవత్సరంలో షూటింగ్ పూర్తి అయినా కూడా విడుదలకు నోచుకోని ఈ సినిమాను ఎట్టకేలకు విడుదల చేయబోతున్నారు. కృష్ణ చనిపోయిన ఈ సమయంలో ఆయన సినిమాకు మంచి డిమాండ్ ఉంటుంది అనే ఉద్దేశ్యంతో ఇన్నాళ్ల తర్వాత విడుదలకు రెడీ చేస్తున్నారు. కృష్ణ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా లో ఒక విభిన్నమైన ప్రేమ కథ ను చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా టైటిల్ లో కృష్ణ విజయం అంటూ పేర్కొనడం వల్ల కచ్చితంగా విజయ నిర్మలతో ప్రేమ విషయం కూడా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అతి త్వరలోనే విడుదల కాబోతున్న ఈ సినిమా కృష్ణ చివరి సినిమాగా నిలవబోతోంది.

# రాశి ఖన్నా సింగిల్ ఫ్రేమ్ లో డబుల్ అందాల ఆరబోత



ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా ప్రేక్షకులకు పరిచయం అయ్యి మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఈ అమ్మడు తెలుగు తో పాటు తమిళంలో కూడా వరుస సినిమాల్లో నటిస్తూ వస్తుంది. తెలుగు లో దశాబ్ద కాలంగా నటిస్తున్నా కూడా స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ కాలేక పోయింది. హీరోయిన్ గా రాశి ఖన్నా కాస్త డౌన్ అయిన సమయంలో ఆమె అందాల ఆరబోత ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం వల్ల మళ్లీ ఆఫర్లను దక్కించుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రాశి ఖన్నా అందంను సింగిల్ గా చూస్తేనే ఆహా అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తారు. అలాంటి ఇలా సింగిల్ ఫ్రేమ్ లో డబుల్ అందాల ఆరబోత చేస్తే ఎంతటి వారు అయినా కూడా ఆహా అనాల్సిందే అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మిర్రర్ ముందు నిల్చుని క్రియేటివిటీతో అందాల ఆరబోత చేసిన రాశి ఖన్నా ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే ఈ అమ్మడి ఫిజిక్ మరియు స్కిన్ టోన్ చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రాశి ఖన్నా ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాల్లో నటించేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. తమిళ్ లో కూడా కొత్త సినిమాలకు కమిట్ అయ్యింది. మొత్తానికి రాశి ఖన్నా అక్కడ లేదా ఇక్కడ సినిమాలు చేస్తూనే ఉంది.

# పవన్ అప్పటివరకు "ఓజి" లోనే.?





ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా చేస్తున్న చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "ఓజి" కూడా ఒకటి. మరి దీనిపై భారీ అంచనాలు ఉండగా ఈ చిత్రాన్ని అయితే ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ షూట్ ని సక్సెస్ ఫుల్ గా మేకర్స్ కంప్లీట్ చేసేసారు. అలాగే మరో పక్క అయితే పవన్ ఫస్ట్ ప్రిఫరెన్స్ కూడా ఈ సినిమాకే ఉందని బజ్ ఉంది. అయితే లేటెస్ట్ గా పవన్ పొలిటికల్ పరంగా అయితే ఈ జూన్ 14 నుంచే తన వారాహి యాత్రని స్టార్ట్ చేయనున్నట్టుగా నిన్ననే కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ లోపు మాత్రం అన్ని డేట్స్ కూడా ఓజి చిత్రానికే పవన్ ఇవ్వనున్నట్టుగా ఇప్పుడు తెలుస్తుంది. దీనితో అప్పటి వరకు మాత్రం పవన్ ఓజి షూట్ లోనే ఉండనున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# '2018' తెలుగులో లెక్క భలే సరిపోయింది




మలయాళంలో సూపర్ హిట్ అయిన '2018' చిత్రంను తెలుగు లో బన్నీ వాసు డబ్ చేసి విడుదల చేశాడు. పెద్దగా ప్రచారం చేయకున్నా కూడా మొదటి రోజు కోటి రూపాయలకు పైగా వసూళు చేసింది. వీకెండ్ తో పాటు వీక్ డేస్ లో కూడా ఈ సినిమా మంచి వసూళ్లు రాబట్టింది. మలయాళంలో తక్కువ సమయంలో వంద కోట్ల కలెక్షన్స్ ను రాబట్టిన ఈ సినిమా తెలుగు లో మొదటి 8 రోజుల్లో 8.21 కోట్ల వసూళ్లు రాబట్టింది. రోజుకు కోటి చొప్పున రాబట్టిన ఈ సినిమా మరో రెండు కోట్లకు పైగా వసూళ్లు సాధించి రూ. 10 కోట్ల క్లబ్ లో జాయిన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మలయాళంలో విడుదల అయిన తర్వాత కొన్ని రోజులకు విడుదల అయ్యి.. పెద్దగా ప్రమోషన్ చేయకుండా మొదటి 8 రోజుల్లో రూ. 8 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ సినిమా ఈ మధ్య కాలంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన డబ్బింగ్ సినిమాగా నిలిచింది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ సమర్పించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు బాగా నచ్చింది. 2018 సంవత్సరంలో కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదల సందర్భంగా అప్పటి పరిస్థితులు మరియు జనాల యొక్క మనోభావాల గురించి ఈ సినిమాలో చూపించడం జరిగింది. టోవినో థామస్.. ఇంద్రన్స్.. కుంచాకో బోబన్.. అపర్ణ బాలమురళి.. వినీత్ శ్రీనివాసన్ లు కీలక పాత్రల్లో కనిపించారు.

# శ్రీకాంత్ అడ్డాల "పెద కాపు" మొత్తం ఇన్ని భాగాలుగా.?




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి పలువురు సెన్సిబుల్ డైరెక్టర్స్ లో తన మొదటి సినిమాలతోనే మంచి క్లాస్ హిట్స్ అందుకున్న దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల కూడా ఒకరు. మరి శ్రీకాంత్ అడ్డాల అలాంటి ఫ్యామిలీ అండ్ క్లాస్ సినిమాలు మాత్రమే కాదు వైలెంట్ యాక్షన్ డ్రామాలు కూడా చేయగలరని అయితే "నారప్ప" తో అందరికీ షాకిచ్చారు. ఇక లేటెస్ట్ గా అయ్యితే ప్రముఖ నిర్మాణ సంస్థ ద్వారకా క్రియేషన్స్ లో "పెద కాపు 1" అనే ఊహించని సబ్జెక్టు తో అయితే మరింత షాక్ ఇవ్వగా ఇప్పుడు దీనిపై మరో బజ్ వినిపిస్తుంది. టైటిల్ లోనే 1 ఉంది కాబట్టి డెఫినెట్ గా ఈ చిత్రం భాగాలుగా వస్తుంది అని అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. కానీ ఎన్ని భాగాలు అనేది మాత్రం తెలియదు. అయితే ఈ సినిమాని మొత్తం మూడు భాగాలుగా ప్లాన్ చేస్తున్నారు అంటూ కొన్ని రూమర్స్ అయితే వినిపిస్తున్నాయి. మరి ఓ కొత్త హీరోతో మొత్తం మూడు భాగాల సినిమా అంటే కంటెంట్ పరంగా చాలా బలమైన ప్లాన్ తోనే వస్తుండాలని చెప్పాలి. మరి ఈ చిత్రం ఇన్ని భాగాల అంశంపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989